జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
Dr.బి ఆర్ అంబేడ్కర్ జయంతి ప్రత్యేక సంచికలో (14-04-2022)
కేవలం రూ.1000/- లకే B/W శుభాకాంక్షలు తెలపండి
వివరాలకు 8886022523 సంప్రదించండి


సంపుటి 5 సంచిక 164 | హైదరాబాద్, ఏప్రిల్ 06 బుధవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# 300 కోట్లతో విప్రో కన్స్యూమర్ కేర్

## విప్రో చైర్మన్ అజీమ్ ప్రేమ్ జీతో కలిసి ప్రారంభించిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : ఐపాస్ ద్వారా 15రోజుల్లోనే పరిశ్రమలకు అన్ని అనుమతులు ఇస్తున్నామన్నారు ఐటీ మినిస్టర్ కేటీఆర్. కొత్త పరిశ్రమలకు మౌలిక సౌకర్యాలతో పాటు రాయితీలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఈ – సిటీలో 300 కోట్లతో విప్రో కన్స్యూమర్ కేర్ ఫ్యాక్టరీని.. విప్రో చైర్మన్ అజీమ్ ప్రేమ్ జీతో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అజీమ్ ప్రేమ్ జీని మంత్రులు సన్మానించారు. అజీమ్ ప్రేమ్ జీ జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు మంత్రి కేటీఆర్. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే ఆయనతత్వం అందరికీ ఆదర్శమన్న ఆయన.. దేశం కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొనే సమయంలో విప్రో నుంచి ఎంతో సహకారం అందించారని తెలిపారు. విప్రో మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేయాలని అందుకు తగిన సహకారం అందిస్తామని తెలిపారు. తెలంగాణలో విప్రో కన్స్యూమర్ కేర్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అజీమ్ ప్రేమ్ జీ అన్నారు . ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, విప్రో ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఆకర్షణయమైన పెట్టుబడులకు కేంద్రంగా జీనోమ్ వ్యాలీ**

ఆకర్షణీయమైన పెట్టుబడులకు జీనోమ్ వ్యాలీ కేంద్రంగా మారిందని రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. మంగళవారం జీనోమ్ వ్యాలీలో కేటీఆర్ జాంప్ ఫార్మాను ప్రారంభించారు.

(మిగతా 2లో..)

# ధాన్యం సేకరణపై పార్లమెంట్‌లో ఆందోళన..

## ఉభయసభల్లో టీఆర్ఎస్ ఎంపీల వాకౌట్..

న్యూఢిల్లీ, : తెలంగాణ రాష్ట్రంలో రైతన్న ఆరుగాలం కష్టించి పండించే ధాన్యాన్ని కేంద్రం సేకరించకపోవడాన్ని నిరసిస్తూ టీఆర్ఎస్ ఎంపీలు చేపట్టిన ఆందోళనతో లోక్‌సభ దద్దరిల్లింది. టీఆర్ఎస్ ఎంపీలు ప్లకార్డుల పట్టుకుని నినాదాలు చేయడంతో మంగళవారం సభ పలుమార్లు స్తంభించింది. ధాన్యం సేకరణపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు టీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు సభ ప్రారంభం కాగానే వాయిదా తీర్మానం నోటీసులిచ్చారు. రాష్ట్రంలో పండిన పంట కేంద్ర ప్రభుత్వ ఆహార సంస్థ ఎఫ్‌సీఐ సేకరణ చేయకపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులపై చర్చ జరపాలని అభ్యర్థించారు. దేశంలో ఆహార ధాన్యాల సేకరణపై జాతీయ విధానంపై సభలో చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ




విషయం చాలా ముఖ్యమైనదని, అందుచేత సభ ఈ రోజు కార్యక్రమాలు రద్దు చేసి ఈ అంశంపై చర్చ చేపట్టాలని విన్నవించారు. ఎంపీల విజ్ఞప్తిని స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకి అన్యాయం చేయవద్దని ఎంపీలు నినాదాలు చేశారు. వరి కొనుగోళ్ల కోసం నిర్దిష్టమైన విధానం ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. అనంతరం టీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ ఉభయసభలను వాకౌట్ చేసి పార్లమెంట్ ప్రాంగణంలోని గాంధీ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడి ఎదుగుతున్న రాష్ట్ర రైతంగాన్ని పట్టించుకోకపోవడం సరికాదని వ్యాఖ్యానించారు. తామేమీ గొంతమ్మ కోరికలు కోరడం లేదని, రైతుల కష్టమైన పంటను కొనమంటున్నామని గుర్తు చేశారు. కేంద్రం వరిని కొనే వరకూ ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఇమ్రాన్ ఖాన్‌కు ఎన్నికల కమిషన్ షాక్




ఇస్లామాబాద్ : మూడు నెలల్లో ఎన్నికలు జరగాలనుకున్న పాకిస్థాన్ ప్రధాన మంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు ఆ దేశ ఎన్నికల కమిషన్ జలక్ ఇచ్చింది. వివిధ కారణాలను చూపుతూ ఈ ఎన్నికలను నిర్వహించడానికి కనీసం ఆరు నెలలు పడుతుందని చెప్పింది. న్యాయపరమైన, రాజ్యాంగపరమైన, లాజిస్టికల్ సవాళ్ల వల్ల ఈ ఎన్నికలను మూడు నెలల్లోగా నిర్వహించడం సాధ్యం కాదని తెలిపింది. (మిగతా 2లో..)

# మంత్రి హరీష్‌రావుకు రేవంత్‌రెడ్డి లేఖ



హైదరాబాద్: మంత్రి హరీష్‌రావుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. 10 రోజులుగా నిమ్స్ కాంట్రాక్ట్ నర్సులు ఆందోళన చేస్తున్నా... ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. నర్సుల డిమాండ్లను హరీష్‌రావు పెడచెవిన పెట్టడం దుర్మార్గమన్నారు. నిమ్స్ కాంట్రాక్ట్ నర్సులకు ప్రసూతి సెలవులు, వేతన పే స్లిప్పులు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఇది కట్టు బానిసత్వం కిందకు వస్తుందన్నారు. హరీష్‌రావు స్వయంగా వెళ్లివారితో చర్చలు జరపాలని లేఖలో పేర్కొన్నారు. నర్సుల కనీస డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# ఏపీ ప్రభుత్వ ఫిర్యాదుపై మండిపడిన తెలంగాణ మంత్రి



హైదరాబాద్ : సాగర్‌లో నీటి విడుదలపై కేఆర్ఎంబీకిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేఖ రాయడంపై తీవ్రంగా మండిపడ్డారు తెలంగాణ విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. కృష్ణా రివర్ బోర్డ్ మేనేజ్మెంట్ కు ఏపీ ప్రభుత్వం ఫిర్యాదు చేయడం చిల్లర వ్యవహారమన్నారు. అసంబద్ధమైన ఆరోపణలు , ఫిర్యాదులు చేసి ఏపీ ప్రభుత్వం గౌరవాన్ని దిగజార్చుకుంటుందన్నారు. నాగార్జున సాగర్ నుండి విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని తెలంగాణ వినియోగించడం లేదని స్పష్టం చేశారు. నాగార్జునసాగర్‌లో విద్యుత్ ఉత్పత్తి పచ్చి అబద్ధం అని అన్నారు. ఏపీ సర్కార్ చేస్తున్న ఫిర్యాదుల్లో ఎలాంటి నిజం లేదన్నారు. డిమాండ్ ఎక్కువ ఉన్న సమయంలో గ్రిడ్ ని కాపాడేందుకు మాత్రమే 5 నిమిషాలు నీళ్లు వదులుతారన్నారు. తాగునీరు తమకు కూడా ముఖ్యమేనన్నారు మంత్రి జగదీష్ రెడ్డి.శ్రీశైలం నుంచి తెలంగాణ ఉత్పత్తి ఆపేసిన ఆంధ్రప్రదేశ్ కోనసాగిస్తుందని అయినా తాము చిల్లర ఫిర్యాదులు చేయడం లేదన్నారు. సమైక్య ఆంధ్రలో దుర్మార్గంగా నీటిని ఆంధ్రప్రదేశ్‌కు బలవంతంగా తరలించుకెళ్ళారని గుర్తు చేశారు. ఆంధ్ర ప్రభుత్వానికి నీటి యాజమాన్యం తెలీక తమ పై ఫిర్యాదు చేస్తున్నారని విమర్శించారు.ఇదిలావుంటే, కృష్ణా నదీ యాజమాన్య బోర్టుకు ఏపీ సర్కార్ లేఖ రాసింది. విద్యుత్ ఉత్పత్తికి సాగర్ నుంచి తెలంగాణ నీటి వినియోగం అడ్డుకోవాలని ఈ లేఖలో పేర్కొంది. తాగు నీటికి లేకుండా విద్యుత్ ఉత్పత్తికి ఎలా చేస్తారంటూ లేఖలో ప్రశ్నించింది. కృష్ణా నీటిని తెలంగాణ దుర్వినియోగం చేస్తుందని ఏపీ ప్రభుత్వం ఆ లేఖలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# శ్రీలంక నూతన ఆర్థిక మంత్రి రాజీనామా



కొలంబో : శ్రీలంక ఆర్థిక మంత్రిగా సోమవారం బాధ్యతలు చేపట్టిన అలీ సబ్రీ మంగళవారం రాజీనామా చేశారు. దేశాధ్యక్షుడు గొటబయ రాజపక్స సోదరుడు బసిల్ రాజపక్స స్థానంలో సబ్రీ ఈ పదవిని చేపట్టిన సంగతి తెలిసిందే. సోమవారం మంత్రివర్గంలో చేరినవారిలో దినేశ్ గుణవర్ధన, జాన్‌స్టన్ ఫెర్నాండో, జీఎల్ పెయిరిస్ ఉన్నారు. వీరిలో దినేశ్ గుణవర్ధనకు విద్యా శాఖ, జాన్‌స్టన్‌కు హైవేలు, పెయిరిస్‌కు విదేశీ వ్యవహారాల శాఖలను అప్పగించారు. శ్రీలంక కేబినెట్ ఆదివారం మూకుమ్మడిగా రాజీనామా చేసింది. కొద్ది గంటల్లోనే ఈ నలుగురు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన మంత్రి మహీంద రాజపక్స కుమారుడు నమల్ రాజపక్స కూడా యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి పదవికి రాజీనామా చేశారు. శ్రీలంక సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ అజిత్ నివార్డ్ కబ్రాల్ సోమవారం తన పదవికి రాజీనామా సమర్పించారు. ఈ బ్యాంక్ తదుపరి గవర్నర్‌గా పీ నందలాల్ వీరసింఘేను నియమించాలని రాజపక్స నిర్ణయించారు. ఈ ఆఫర్‌ను నందలాల్ అంగీకరించారు. శ్రీలంకలో అత్యంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఏర్పడిన నేపథ్యంలో సమైక్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి దేశాధ్యక్షుడు గొటబయ రాజపక్స ప్రతిపక్షాలను సోమవారం ఆహ్వానించారు. మంత్రి పదవులు స్వీకరించి, ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి కలిసికట్టుగా కృషి చేద్దామని చెప్పారు. దేశాధ్యక్షుని మీడియా డివిజన్ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రస్తుత సంక్షోభానికి కారణాలను వివరించారు. అనేక ఆర్థిక, అంతర్జాతీయ అంశాల వల్ల సంక్షోభం ఏర్పడిందని తెలిపారు. ఆసియాలో ప్రధాన ప్రజాస్వామిక దేశంగా శ్రీలంక ఈ సమస్యను ప్రజాస్వామ్యబద్ధంగానే పరిష్కరించుకోవాలని పేర్కొంది. అయితే సమైక్య ప్రభుత్వంలో చేరేందుకు ప్రతిపక్షాలు సోమవారం తిరస్కరించాయి. ఇది అర్థం లేని ప్రతిపాదన అని, వట్టి బూటకమని ఆరోపించాయి. రాజపక్స రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి.

# డ్రగ్స్ కేసులో కీలక నిందితుడు అరెస్ట్



హైదరాబాద్: డ్రగ్స్ కేసులో కీలక నిందితుడు లక్ష్మీపతిని నార్కోటిక్ వింగ్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం ఏపీలో అదుపులోకి తీసుకున్నారు. నల్లకుంటలో బీటెక్ విద్యార్థి మృతి కేసులో కీలక సూత్రధారిగా లక్ష్మీపతి ఉన్నాడు. హైదరాబాద్‌లో పలువురికి హాష్ ఆయిల్ సప్లై చేసేవాడు. ఏడేళ్లుగా గంజాయికి (మిగతా 2లో..)

# పోరుకు సిద్ధంకండీ..

## తెలంగాణ కాంగ్రెస్ నేతలకు సోనియా దిశానిర్దేశం!

ఢిల్లీ: నూటముప్పై ఏళ్ల గ్రాండ్ ఓల్డ్ పార్టీలో మరోసారి పాత పాట వినిపిస్తోంది. ఐక్యమత్యమే మహా బలం అంటూ ఏకస్వరంతో పలుకుతున్నారు సీనియర్, జూనియర్ నేతలు. ఓడిపోయామని దిగులు చెందకు.. ఇక ముందు గెలిచేందుకు ప్రయత్నించు అంటూ మాలో లేని ధైర్యాన్ని రోట్లో నూరి నూరి మరీ మా నోట్లో పోసారండి.. ఇంకేముందండి.. మాకు వెయ్యేనుగుల బలం వచ్చినట్లైదండి.. అందరం కలిసిపోయామండి.. అంటూ ఢిల్లీ నుంచి మన తెలంగాణ సమాజానికి 38 కాంగ్రెస్ యోధులు మెస్సేజ్ పంపారు. ఇక నుంచి టీఆర్ఎస్‌ను ఎలా ఓడించాలో.. .బీజేపీని ఎలా బండకేసి బాదాలో అన్నది మాత్రమే ఆలోచిస్తారట. యువరాజు రాహుల్ గాంధీ ఇచ్చిన బూస్టర్ డోసుతో తెలంగాణను జయించేందుకు



సిద్ధమయ్యారట.తెలంగాణపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రత్యేకంగా దృష్టి సారించింది.వచ్చే ఏడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సమరానికి సన్నద్ధమవుతోంది. ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. మంగళవారం సోనియా గాంధీతో సమావేశం ముగిసింది. అయితే, పార్టీ ఎంపీలపై సోనియా గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. పార్టీలో విభేదాలు పనికిరావని, అందరూ ఐకమత్యంతో కలిసి పనిచేయాలని స్పష్టం చేశారు. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దారుణ పరాభవాలను చవిచూసిందని, దాంతో తాను షాక్‌కు గురైయ్యానని, ఈసారి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రావాలని స్పష్టం చేశారు. సోనియా గాంధీ మాట్లాడుతూ.. "పార్టీని పటిష్ఠపరిచేందుకు నాకు చాలా మంది చాలా రకాలుగా సలహాలను ఇచ్చారు. అందులో చాలా విషయాలపై నేను ఎప్పటికప్పుడు దృష్టి పెడుతూనే ఉన్నాను. ఇటీవలి ఎన్నికల ఫలితాలు మిమ్మల్ని ఎంతలా అసంతృప్తికి గురుచేశాయెా నేను అర్థం చేసుకోగలను. ఇలాంటి గడ్డు పరిస్థితుల్లోనే మన సంకల్పం, చిత్తశుద్ధి, దృఢత్వానికి పరీక్ష ఎదురవుతుంది. కాబట్టి ఇప్పుడు అన్నింటికన్నా ముఖ్యమైంది పార్టీలో ఐకమత్యం. అందుకు నేను ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నాను" అని సోనియా గాంధీ అన్నారు. మరోపక్క ఎన్నికల్లో పరాజయం తర్వాత సీడబ్ల్యూసీ సమావేశం ఏర్పాటు చేశామని, చాలా మంది చాలా సలహాలిచ్చారని గుర్తు చేశారు. త్వరలోనే చింతన్ శిబిర్ (ఆత్మ పరిశీలన) కార్యక్రమాన్ని ఏర్పాటు చేయబోతున్నామని, ఇటీవలి సీడబ్ల్యూసీ (మిగతా 2లో..)

మనువాద రాజకీయ పార్టీలు
ఇచ్చిన ఎజెండా మీద
మన అభిప్రాయాలు తెలిపితే
భిన్నాభిప్రాయాలు వస్తాయి
మన అభివృద్ధి, మన ఐక్యత శూన్యం.
డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గారు ఇచ్చిన
కాన్స్టిట్యూషన్ మీద మాట్లాడితే..
బహుజన అభివృద్ధి దేశాభివృద్ధితో పాటు
బహుజన రాజ్యాధికారం వస్తది.
పూలే అంబేడ్కర్
రాజ్యాధికార సమితి
(PARS)

## సర్వోదయ సంకల్ప పాదయాత్రలో పాల్గొంటున్న బెల్లంపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముదిమాడుగుల మహేందర్



బెల్లంపల్లి ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణలోని భూదాన్ పోచంపల్లి నుండి సేవగ్రాం (మహారాష్ట్ర) వరకు ఆరు వందల కిలోమీటర్ల "సర్వోదయ సంకల్ప పాదయాత్ర" లో పాల్గొనడానికి బెల్లంపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, చాకే పెల్లి ఎంపిటిసి ముడి మాడుగుల మహేందర్ బృందం పాల్గొంటున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. గత మూడు రోజుల నుండి బోథ్ నియోజకవర్గంలోని సొనా ల , బజార్హత్నూర్, మంజుల తాండ,గుడిహత్నూర్, సీతగొంది,మావల, గ్రామాల మీదుగా 50 కిలోమీటర్ల వరకు జరిగిన పాదయాత్రలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ చైర్మన్ మీనాక్షి నటరాజన్,తో కలిసి పాల్గొంటున్నట్లు గా వారు తెలిపారు.మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖాప్రేమ్ సాగర్ రావు తో, బెల్లంపల్లి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ముడిమడుగుల మహేందర్(ఎంపిటిసి ) టీ పిసిసి మహిళా కార్యదర్శి, రొడ్డ శారద , బెల్లంపల్లి మహిళ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరోజిని , బెల్లంపల్లి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోగ శ్రావణ్ , తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బార్ కౌన్సిల్, అధ్యక్ష కార్యదర్శులను అభినందించిన న్యాయవాది, గోలి శ్రీనివాస్



బెల్లంపల్లి ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి: గత నెలలో జరిగిన బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో తనను పోటి చేయకుండా, రాజ్యాంగ బద్దంగా ఓటు ను కల్గి ఉన్న ఓటు వేయకుండా చేసినందుకు నిరసన తెలవడం జరిగిందని. ఈ విషయం రాష్ట్ర బార్ కౌన్సిల్ కి "మెయిల్ " ద్వారా ఫిర్యాదు ఇచ్చిన వెంటనే నిజ నిర్ధారణ కొరకు ఎన్నికలు నిర్వహించిన అధికారికి , మరియు మాజీ అధ్యక్షునికి జరిగిన సంఘటనపై వివరణ కోరుతూ వెంటనే నోటీస్ ఇచ్చి, స్పందించిన రాష్ట్ర బార్ కౌన్సిల్, చైర్మన్ కి, కార్యదర్శి కి న్యాయవాది గోలి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో తన పై చేసిన ఆరోపణలు అవాస్తవమని, ప్రెస్ ముందర ఎలాంటి ఆధారాలు లేకున్నా తప్పుడు సమాచారం ఇవ్వడం సరియైంది కాదని,గత ఎన్నికలు రద్దు అయినందున మళ్ళీ నిర్వహించే, ఎన్నికల్లో ఓటు వేసుకునే హక్కు, మరియు ఎన్నికలలో పోటీ చేసే హక్కు ను, కల్పించాలని, ఎన్నికల అధికారి మళ్ళీ నిర్వహించే ఎన్నికలను నిష్పక్షపాతంగా, నిర్వహించాలని కోరారు. ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని నమ్ముతూ మరొక సారి, స్టేట్ బార్ కౌన్సిల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మంచిర్యాల పోలీస్




మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 05, ప్రజాపాలన: మానవత్వం చాటుకున్న మంచిర్యాల పోలీస్,గాదం ప్రవీణ్ అనే యువకుడు తన తల్లి వినోద కు రోజు వేసుకునే టాబ్లెట్స్ వేసుకోక పోవడం వల్ల ఛాతీ లో నొప్పితో తల్లి విలవిలలాడటంతో టాబ్లెట్స్ కోసం సోమవారం రాత్రి ఒంటిగంట సమయంలో మందుల దుకాణం కోసం వెతుకుతుండగా, నైట్ పెట్రోలింగ్ చేస్తున్న మంచిర్యాల ఎస్.ఐ. జి.హరిశేఖర్ ఆ యువకుడిని విధుల్లో భాగంగా ఆపి ఈ సమయం లో బయట ఎందుకు తిరుగుతున్నావూ అని ప్రశ్నించడంతో ఆ యువకుడు విషయం చెప్పగా ఎమర్జెన్సీ అని గ్రహించి వెంటనే, పోలీస్ వాహనం లో తీసుకొని వెల్లి మందుల దుకాణం లో టాబ్లెట్స్ తీసుకొని, మల్లి ఆ యువకుని ఇంటి వద్ద దింపి రావడంతో ఆ యువకుడు ఎంతో సంతోషం వ్యక్తం చేసాడు. తన తల్లికి కావలసిన టాబ్లెట్స్ కోసం చాల సమయం నుండి మార్కెట్ లో కాళి నడకన వెతుకుతుంటే ఒక్క షాపు కూడా దొరకలేదు,చాలా గాభర పడిపోయాను సర్ మీ వల్ల మా తల్లి కి కావలసిన టాబ్లెట్స్ త్వరగా దొరికాయి, అంటూ ఆ యువకుడు ఏంతో సంతోషం తో ఎస్. ఐ. కి కృతజ్ఞతలు తెలియజేసాడు.ఆ యువకుడు చూపిన కృతజ్ఞతకు ఎస్.ఐ. కూడా సంతోషం వ్యక్తం చేసారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 05, ప్రజాపాలన: ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు మంచిర్యాల పట్టణంలోని కొమురం భీం సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యుత్ శాఖ పర్యవేక్షణ అధికారి రమేష్ బాబు, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గా ప్రసాద్,లు పాల్గొని బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో కొమురం భీం సేవా సమితి గౌరవ అధ్యక్షులు చంద్రమౌళి, ఫిట్నెస్ సెంటర్ అధ్యక్షులు కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్, రామ్ రెడ్డి, కొసరి రవీంద్రనాథ్ ఫిట్నెస్ సెంటర్ సభ్యులు, కొమురం భీం సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ చంద్రగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా పి.రవి, ప్రధాన కార్యదర్శిగా జి.గోపిశేఖర్ మరియు కార్యదర్శిగా పి.సదానందం నియామకం



ఏప్రిల్ 05 , ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి పార్స్ చంద్రగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా పి.రవి, ప్రధాన కార్యదర్శిగా జి గోపిశేఖర్ మరియు కార్యదర్శిగా పి. సదానందం నియమితులయ్యారు. ఈ మేరకు చంద్రగిరి నియోజకవర్గం అధ్యక్షులు వి ద్వారక బహుజన , చంద్రగిరి నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా పి.రవి, ప్రధాన కార్యదర్శిగా జి గోపిశేఖర్ మరియు పి.సదానందం కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు. పి.రవి, జి గోపిశేఖర్ మరియు పి. సదానందం నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆర్డినేటర్ గా నమ్మి అప్పారావు నియామకం



ఏప్రిల్,05 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆర్డినేటర్ నమ్మి అప్పారావు నియమితులయ్యారు. ఈ మేరకు (పార్స్) నేషనల్ కన్వీనర్ డా .కె .శివ భాగ్యరావు బహుజన, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆర్డినేటర్ గా నమ్మి అప్పారావు ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు నమ్మి అప్పారావు నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బాబూ జగ్జీవన్రామ్ 115 వ జయంతి వేడుకలు

**బాబు జగ్జీవన్ రామ్ దళిత జన బాంధవుడు మద్దెల శివ కుమార్**



భద్రాద్రి, కొత్తగూడెం : బీహార్ రాష్ట్రంలోని భోజ్పూర్ జిల్లాలో చాంద్ వ అనే గ్రామంలో సాధారణ వ్యవసాయ కుటుంబంలో శోభి రామ్ మరియు వసంత దేవి దంపతులకు 1908 ఏప్రిల్ 5వ తేదీన జన్మించిన బాబు జగజీవన్ రామ్ బాల్యంనుండే అంటరానితనాన్ని కుల వివక్షతను చవిచూసి విద్యార్థి దశ నుండే వాటికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ దళిత వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసి దేశంలో అత్యున్నత స్థానమైన ఉపప్రధాని స్థానాన్ని అలంకరించిన గొప్ప పరిపాలనాదక్షుడు మానవతావాది సమతా వాది దళిత జన బాంధవుడు అని భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెల శివ కుమార్ ఉద్ఘాటించారు. 05 04 2022 నాడు మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్రామ్ 115వ జయంతి వేడుకలను భారతరత్న అంబేడ్కర్ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల సంఘ కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మద్దెల శివ కుమార్ బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడుతూ గాంధీ గారికి అనుచరుడుగా స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న బాబు జగ్జీవన్ రాం ఉప్పుసత్యాగ్రహం లోనూ క్విట్ ఇండియా ఉద్యమంలోనూ ఇంకా అనేక పోరాటాలలో క్రియాశీలక పాత్రను పోషించి అంకితభావం కృషి దీక్ష దక్షతతో మనకు స్వాతంత్రం వచ్చాక ఏర్పడిన మొట్టమొదటి ప్రజా ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేయడమే కాకుండా ఇందిరాగాంధీ కేబినెట్లో కూడా వ్యవసాయ శాఖ పరిశ్రమలు కమ్యూనికేషన్స్ డిఫెన్స్ లాంటి ఎన్నో శాఖలకు మంత్రిగా సమర్థవంతంగా పరిపాలన చేసి భారతదేశానికి ఉప ప్రధానిగా సేవలందించిన బాబు జగ్జీవన్ రాం దళిత జాతికి చేసిన సేవలు అపూర్వం అని మద్దెల కొనియాడారు.తొలుత స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అతిథులందరూ పూలమాలలు వేసి పుష్పాలతో అర్చన చేసి ఘనంగా నివాళులు అర్పించారు .బాబు జగజీవన్ రామ్ అమర్ రహే బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధిద్దాం సాధిద్దాం అనే నినాదాలతో ప్రాంగణమంతా మార్మోగింది .ఈ కార్యక్రమంలో భారతరత్న అంబేడ్కర్ సన్షేమసంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల శివ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు మరియు సంఘ నాయకులు బొమ్మిడి మల్లికార్జున్ అంతోటి పాల్, కనుకుంట్ల శ్రీను, మోదుగు జోగారావు,ఉపసర్పంచ్ దుర్గేష్, లయుడ్యా సత్యనారాయణ, సంకల్ప హాస్పిటల్ వైద్యులు సైలస్ కుమార్, వేణు గోపాల్, నాగేందర్ బుస్సీ, మెగా వాసు, మంద వెంకన్న, విల్సన్ బాబు, స్టీవెన్ లాజరస్, కానిస్టేబుల్ శ్రీనివాస్, గుంటి రాంచందర్, శ్రీనివాస్ గౌడ్, సన్నీ, శ్యామ్, చరణ్ ల తో పాటు భారత రత్న అంబేడ్కర్ మహిళ సంఘం నాయకురాల్లు శ్రీమతి బడికెల పుష్పాలత, శ్రీమతి చంద్రకళ, శ్రీమతి రమాదేవి పాసి, శ్రీమతి వాలి తదితరులు పాల్గొన్నారు,

## పోరుకు సిద్ధంకండీ..

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నామని ఆమె వెల్లడించారు.బీజేపీని బంగాళాఖాతంలో కలుపుతానని శపథం చేసిన టీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ ఇటీవల కాలంలో తరచూ కాంగ్రెస్ అనుకూల వ్యాఖ్యలు చేస్తుండటం, పలు సందర్భాల్లో రాహుల్ గాంధీకి బేషరతుగా మద్దతు పలికిన దరిమిలా రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తు సంభావ్యతపై చర్చ ముమ్మరమైంది. కానీ కేసీఆర్ మాటల ట్రాప్ లో పడిపోరాదని, తెలంగాణలో ఎట్టి పరిస్థితుల్లోనూ టీఆర్ఎస్ తోగానీ, దాని మిత్రపక్షం ఎంఐఎంతోగానీ పొత్తు ఉండబోదని కాంగ్రెస్ హైకమాండ్ స్పష్టం చేసింది. తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనేతలతో జరిగిన కీలక సమావేశంలో జాతీయ నేత రాహుల్ గాంధీ ఈ మేరకు ఫుల్ క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో టీఆర్ఎస్, బీజేపీ విధానాలపైన పోరాటాలను ఉధృతం చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ దిశా నిర్దేశం చేశారు.ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటించనున్నారు. ఈనెలాఖరులో తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నట్లు సమాచారం. రాహుల్ గాంధీ టూర్ పై టీపీసీసీ ప్లాన్ డిజైన్ చేసింది. రెండు రోజుల పాటు పర్యటన ఉండేలా కసరత్తు చేస్తున్నారు. వరంగల్ లో సభ నిర్వహించేందుకు టీపీసీసీ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. సభ అనంతరం హైదరాబాద్ లో పార్టీ నేతలతో రాహుల్ గాంధీ సమావేశముండే అవకాశముంది. రాహుల్ టూర్ ప్లాన్ ను టీ పీసీసీ ఏఐసీసీకి పంపింది. ఇదిలావుంటే, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సహా తెలంగాణ కాంగ్రెస్ కు చెందిన 38 మంది కీలక నేతలతో రాహుల్ గాంధీ ఢిల్లీలోని తన నివాసంలో సోమవారం సమావేశమయ్యారు. సాయంత్రం 6 గంటలకు మొదలైన ఈ మీటింగ్ సుదీర్ఘంగా నాలుగు గంటలపాటు సాగింది. సమావేశంలో చర్చించుకున్న వివరాలు ఆలస్యంగా వెల్లడయ్యాయి. తెలంగాణలో టీఆర్ఎస్ తో పొత్తు ఉండబోదని కుండబద్దుకొట్టిన రాహుల్ గాంధీ.. తనకున్న సమాచారం ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్కు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, నేతలందరూ కలిసికట్టుగా పని చేసి టీఆర్ఎసను ఓడించడమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు.

## 300 కోట్లతో విప్రో కన్స్యూమర్ కేర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనడా తర్వాత హైదరాబాద్లో జాంప్ హైదరాబాద్లోనే పెద్ద బ్రాంచ్ను ప్రారంభించిందని పేర్కొన్నారు. అహ్మదాబాద్ను పరిశీలించిన అనంతరం.. కంపెనీ హైదరాబాద్ను ఎంచుకుందన్న మంత్రి.. ఈ సందర్భంగా హైదరాబాద్ను ఎంచుకున్నందుకు కంపెనీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కంపెనీల విస్తరణకు హైదరాబాద్లో అపార అవకాశాలున్నాయని తెలిపారు.

## డ్రగ్స్ కేసులో కీలక నిందితుడు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

బానిసైన లక్ష్మీపతి.. స్టూడెంట్గా ఉన్నప్పుడే గంజాయి, డ్రగ్స్ అమ్మేవాడు. ఏజెన్సీ నుంచి హాష్ ఆయిల్ తీసుకువచ్చి అమ్మడం మొదలుపెట్టాడు. లక్ష రూపాయలకు లీటర్ హాష్ ఆయిల్ కొనుగోలు చేసి హైదరాబాద్లో లీటర్ రూ.8 లక్షలకు అమ్మేవాడు. ప్రేమ్కుమార్ అనే వ్యక్తితో కలిసి లక్ష్మీపతి డ్రగ్స్ అమ్మకాలు కొనసాగించాడు. గోవా నుంచి డ్రగ్స్ తీసుకువచ్చి విద్యార్థులకు సరఫరా చేసేవాడు. పూర్తి సమాచారం అందవలసి ఉంది.

## గ్రామాల్లో పార్టీ జెండా లు ఆవిష్కరించండి

**జిల్లా సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి సంకె రవి**




జన్నారం రూరల్, ఏప్రిల్ 05, ప్రజాపాలన: ఈనెల 6 నుంచి 10 వరకు నిర్వహించే సిపిఎం జాతీయ మహాన భలు విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి సకె రవి అన్నారు. మంగళవారం ఆ పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మహాసభల నేపథ్యంలో గ్రామలలో సిపిఎం పార్టీ జేండను అవిస్కరించాలని కోరారు, ఈ సమావేశంలో నాయకులు కుకటికారు బుచ్చన్న, కనికరపు అశోక్, గుడ్ల రాజన్న, కోంతగుల్లా లింగాన్ని, బాపాన్న, మామిడి విజయ్, వీడిపేల్లి అంజయ్య, పోతు విజయ్, జమునా, పోషవ్వ, ప్రమీలా తదితరులు వున్నారు.

# మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, ఏప్రిల్ 5, ప్రజాపాలన :మహనీయుల ఆశయాలను అందరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. మంగళవారం భారత ఉప ప్రధాని, దళిత వర్గాల ఆశాజ్యోతి డా? బాబు జగ్జీవన్ రావ్ 115వ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ట్రైనీ కలెక్టర్ ప్రతిభాసింగ్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావుతో కలిసి డా? బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాబుజగ్జీవన్ రామ్ ఒక సామాజిక శక్తి అని అన్నారు. , ఒక వ్యక్తి పుట్టుక ముఖ్యం కాదని, అనుసరించిన విధానాలు, జీవితం, ఆశయాలను తెలుసుకోవాలని తెలిపారు. నిమ్నజాతిలో జన్మించి అంటరానివారి సమానత్వం కోసం అవిశ్రాంత పోరాటాలు చేశారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన కాలంలో హరితవిప్లవం ద్వారా వ్యవసాయ రంగంలో రైతుల శ్రేయస్సు దృష్ట్యా వినూత్న మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. రాజ్యాంగంలో ప్రతి ఒక్కరు సమానవేనని, ప్రతి ఒక్కరికి సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్న కలెక్టర్ , పేద, ధనిక, దళితులు, అగ్రవర్ణాలు లాంటి ఎలాంటి వ్యత్యాసం లేదని తెలిపారు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మహనీయులు అందించారని తెలిపారు. బీహార్ రాష్ట్రం భోజ్పూర్ జిల్లా చంద్వా గ్రామంలో జన్మించిన బాబుజగ్జీవన్ రావ్ చిన్ననాటి నుండి అంటరానితనం, వివక్షను వ్యతిరేకిస్తూ వివిధ దశలలో అనేక పోరాటాలు చేశారని, సమానత్వం సాధించే దిశగా భారత జాతీయ కాంగ్రెస్లో చేరి 1935లో హిందు మహాసభలో దేవాలయాల ప్రవేశం, త్రాగునీటి బావుల వినియోగంలో దళితులకు అవకాశం కల్పించాలని తీర్మానం ప్రతిపాదించాడని, భారత రాజ్యాంగ పరిషత్లో దళతుల హక్కుల కోసం పోరాడారని తెలిపారు. భారత స్వాతంత్ర్యం కోసం సత్యాగ్రహం, క్విట్ ఇండియా తదితర ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. దేశ కార్మిక, పునరావాసం, కమ్యూనికేషన్, రవాణా, ఆహార వ్యవసాయ శాఖ, వ్యవసాయ నీటిపారుదల, రక్షణ శాఖల మంత్రిగా వివిధ స్థాయిలలో పనిచేసి భారత ఉపప్రధానమంత్రిగా తన సేవలు అందించారని తెలిపారు. మహనీయుల ఆశయాలను, మార్గదర్శకాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాబుజగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని సంఘాల నాయకులు విజ్ఞప్తి చేయగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ సందర్భంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రదర్శించిన ఆట-పాట అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్, ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ %డ% మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లపెల్లి వెంకటేష్, అంబేద్కర్ సంక్షేమ సంఘం సభ్యులు కాటం రాజేష్, సుదమల్ల హరికృష్ణ, ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు గొడిశెల దశరథం, మాలమహానాడు నాయకులు జెట్టి చరణ్, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పి.రవీందర్ రెడ్డి, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ ను రక్షించుకొనుటకు దేశవ్యాప్త ఉద్యమం



భద్రాద్రి కొత్త గూడెం(ప్రజాపాలన ప్రతినిధి)భారతదేశంలో పది రాష్ట్రాలలో 5వ షెడ్యూల్ ప్రాంతం ప్రకటించి 72 సంవత్సరాలు అయినా ఎలాంటి అభివృద్ధి న్యాయం ఆదివాసీలకు,ఆదివాసీ ప్రాంతాలకు జరగలేదని,గిరిజన ప్రాంతాల్లో ఉన్న అన్ని వనరులు దళారీలు దోచుకుంటున్నారని ముఖ్యంగా ఇసుక,మద్యం, ఖనిజ,అటవీ సంపదలను ప్రభుత్వ కనుసైగలతో చట్ట వ్యతిరేకంగా దోపిడీ జరుగుతుంది.ఆదివాసీలకు శూన్యం ప్రాంత అభివృద్ధి అసలు ఏమి లేదు ఆదివాసీ సంఘాలు,ఆదివాసీ ప్రజా ప్రతినిధులు మొత్తుకుంటున్నా పట్టించుకునే నాధుడే లేడు.నిరుద్యోగ ఆదివాసీలకు కల్పించిన జీవో నెంబర్ 3 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపన్ని కోర్టు ద్వారా కొట్టించారు.ఫారెస్ట్ భూములు లాక్కొని హరితహారం పేరుతో మొక్కలు పెంచుతున్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి దాదాపు నాలుగు లక్షల ఆదివాసీలను ఐదు రాష్ట్రాలలో 1)తెలంగాణ 2)ఆంధ్ర ప్రదేశ్ దేశ్ 3)ఒరిస్సా 4)చత్తీస్గఢ్ 5)మహారాష్ట్ర లో ముంచుతున్నారు.

ఇంతవరకు ఊ ముంపు ప్రాంత ప్రజలకు ఎలాంటి పునరావాసం,నిర్వాసితులకు వసతులు కల్పించలేదుఫిబ్రవరి నెలలో 2022 నా కేంద్ర మంత్రి షణేవత్ గారు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రాంతాలు పర్యటించి అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చి తిరిగి వెళ్లిపోయారు. జూన్ 2022 నాటికి పూర్తి చేస్తామన్నారు కానీ నీ నిర్వాసితుల గురించి ఏమీ మాట్లాడలేదుభారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ ప్రాంతమైన మన రాష్ట్రాలలో రోజురోజుకు చట్టాలు,వనరులు,అభివృద్ధి దోపిడీకి గురవుతున్నాయి.వీటిని అరికట్టాలని జూన్ 5 2022 తారీకున ఆదివాసి సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని అనిచందా లింగయ్య దొరలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురసం సుబ్బారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్,పొడుగు శ్రీనాథ్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్,సోయం శుక్రం జాతీయ సభ్యులు,చిచ్చడి శ్రీరామ్మూర్తి జాతీయ ప్రధాన కార్యదర్శి,కొమరం బుచ్చయ్య దొర తుడుందెబ్బ జిల్లాఅధ్యక్షులు,నూపా శ్రీరామ్ భద్రాచలం పట్టణ అధ్యక్షులు,గొగ్గల రామకృష్ణ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి,ఊకె సోమరాజు భద్రాద్రి జిల్లా కార్యదర్శి,కొమరం శ్రీను పినపాక మండల అధ్యక్షులు,మర్మం చిట్టిబాబు ఎటపాక మండల అధ్యక్షులు,అరెం నరేష్ కరకగూడెం మండల కో కన్వీనర్తదితరులు పాల్గొన్నారు.

## ఎండలు మండుతున్నాయి,. పనివేళలు మార్చండి

**ఆర్ జీ వన్ బ్రాంచ్ కార్యదర్శి శనిగల శ్రీనివాస్ డిమాండ్**



మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 05, ప్రజాపాలన: సింగరేణి కంపెనీ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎ ఐ టి యు సి. ఆర్ జి వన్ బ్రాంచ్ కార్యదర్శి శనిగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అనంతరం ఆయన చేతుల మీదుగా మంగళవారం రోజున కార్మికులకు టోపీలు పంచడం జరిగింది,ఈ సంధ్భంగా శనిగల శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి ఏరియా రామగుండం రిజియన్ లో రోజు రోజుకు ఎండలు మండుతూ 36-40 డిగ్రీల ఎండ పెరుగుతున్నందున కంపెనీ అధికారులు ఉష్ణోగ్రతల దృశ్య కార్మికులకు రక్షణ, భద్రత ఇవ్వాలి, అని అందుకొరకు తక్షణమే పనివేళలు మార్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వివిధ విభాగాలలో పనులు నిర్వహిస్తూ కాంట్రాక్ట్ కార్మికులు, వాంతులు, విరోచనాలు, ఎండదెబ్బ, వడదెబ్బ తగిలి, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కంపెనీ అధికారులు ఉత్పత్తి, ఉత్పాదకత పై పెట్టె శ్రద్ధ కార్మికుల పైన వారి రక్షణ పై శ్రద్ధ వహించాలని అందుకొరకు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పని వేళలు మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోట వెంకన్న, నాగమ్మ, విజయలక్ష్మి ,దుర్గమ్మ, భాగ్య, మొగిలి, లక్ష్మి, పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

**నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య..**




పాలేరు ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధి :దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజ కీయ, సామాజిక విప్లవ యోధుడు అని నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ 115 జయంతి వేడుకలను నేలకొండపల్లి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావు, చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమాల రెడ్డి, నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ స్రవంతి రెడ్డి, మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మేడిపల్లి, ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :బోడుప్పల్ కార్పొరేషన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ ,కార్పొరేటర్లు ,కో అప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పార్స్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆర్డినేటర్ గా ఎ.బలరాం నియామకం



ఏప్రిల్,05 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆర్డినేటర్ ఎ.బలరాం నియమితులయ్యారు. ఈ మేరకు (పార్స్) నేషనల్ కన్వీనర్ డా .కె .శివభాగ్య రావు బహుజన, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆర్డినేటర్ గా ఎ.బలరాం ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్బంగా ఆయన పేర్కొన్నారు ఎ.బలరాం నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## బెల్లంపల్లిలో స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 115 వ జయంతి వేడుకలు



బెల్లంపల్లి ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలో లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, బాబు జగ్జీవన్ రామ్ 115 వ జయంతి వేడుకలు మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అమ్రాజుల శ్రీదేవి మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్, దళితుల కోసం చేసిన పోరాటాలను గుర్తు చేశారు, ప్రతి ఒక్కరికి ఆయన ఆదర్శప్రాయంగా నిలిచిన ఒక గొప్ప వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు, బీహార్ రాష్ట్రం నుంచి దళిత ముద్దుబిడ్డ గా ఎదిగి "బాబుజి " అనే బిరుదు పొంది దేశానికి, రక్షణ శాఖ మంత్రిగా ,ఉప ప్రధానిగా సేవలు అందించిన గొప్ప వ్యక్తి అని, వారి అడుగుజాడల్లో యువకులు ఆదర్శప్రాయంగా తీసుకొని నడవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టీ పీసీసీ కార్యదర్శి ఎం, సూరిబాబు, ఎండి అఫ్జల్, ముచ్చర్ల మల్లయ్య , సిలువేరు సత్యనారాయణ, రోడ్డు శ్యామ్ (మాజీ కౌన్సిలర్), బండి రాము, మేకల శ్రీనివాస్ , కటకం సతీష్ , రేగుంట రాజలింగు , ఎనగందుల వెంకటేష్,పోచంపల్లి హరీష్ , లెంకల శ్రీనివాస్ , గాలి శ్రీనివాస్, దాసరి ప్రతాప్,దేవసాని ఆనంద్ , రామగిరి శ్రీనివాస్ ,వెరుగు రామకృష్ణ,కిరణ్,సోగాల రవి,రాజబ్రహ్మం, మత్తమారి జగన్, నల్ల చక్రపాణి ,నూనెటి రాజ కొమురయ్య, బబ్లు , మేస్త్రి రాములు, ఈ. కృష్ణ స్వామి, రాజారత్నం ,నందకుమార్ స్వామి, ఎండీ గౌస్ ,అంజయ్య పాల్గొన్నారు.

## సన్వారియా ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్, మీట్ అండ్ గ్రీట్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) :లండన్ లో ఉన్నత విద్యను అందించే ఉత్తమ మైన యూనివర్సిటీ లో రోహెంటోన్ యూనివర్సిటీ అగ్రశ్రేణి యూనివర్సిటీ గా నిలిచిందని రోహెంటోన్ యూనివర్సిటీ ఆపరేషన్స్ హెడ్ మోహిత్ గంబీర్ తెలిపారు. హైదరాబాద్ సోమజిగూడా లోని పార్క్ హోటల్ లో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ యూనివర్సిటీ డీగ్రీ కోర్సులలో అకౌంటింగ్, బిజినెస్స్ మేనేజ్మెంట్, ఇంటర్నేషనల్ బిజినెస్స్ వంటి కోర్సులను అందిస్తుందని అలాగే పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సు లలో మాస్టర్ ఆఫ్ బిజనెస్ మేనేజ్మెంట్, గ్లోబల్ బిజినెస్స్, గ్లోబల్ మార్కెటింగ్ వంటి కోర్స్ లను అందిస్తున్నట్టు రోహెంటోన్ యూనివర్సిటీ అసిస్టెంట్ ఆపరేషన్స్ హెడ్ విధి మిస్త్రీ తెలిపారు. మొత్తానికి 600 పైగా కోర్సులు ఈ యూనివర్సిటీ లో విద్యార్థులకు వారి భవిష్యత్, కెరీర్ కోసం అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. 500 పైగా విద్యార్థులు భారత్ నుండి చదువుకోడానికి వెళ్తుంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం 93 శాతం మంది విద్యార్థులు ఉద్యోగం పొందుతున్నారని వెల్లడించారు. ఇది 181 సంవత్సరములు చరిత్ర ఉన్న యూనివర్సిటీ అని సన్వరియా ఎదికేషనల్ కన్సల్టెంట్ డైరెక్టర్ రాజేష్ గోయల్ తెలిపారు. లండన్ లో ఈ యూనివర్సిటీ మొట్టమొదటి ర్యాంక్ సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు..తమ కన్సల్టెన్సీ ద్వారా హైదరాబాద్ తో పాటు తెలంగాణ లోని అన్ని జిల్లాల విద్యార్థులకు లండన్ లో మంచి విద్య అభ్యసించేందుకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. అత్యధిక అడ్మిషన్స్ సక్సెస్ రేట్ సాధించటం లో తమ వంతు పాత్ర పోషిస్తామని రాజేష్ గోయల్ పేర్కొన్నారు...

## సరస్వతమ్మకు నివాళులు అర్పించిన మట్టా దయానంద్..



తల్లాడ, ఏప్రిల్ 5 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన తుమ్మలపల్లి సరస్వతి మరణించగా వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు, వారి కుమారుడు తల్లాడ మండలం తెరాస నాయకులు తుమ్మలపల్లి రమేష్ కి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఖమ్మం జిల్లా తెరాస నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఖమ్మం జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఈ కార్యక్రమంలో తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దుండేటి వీరారెడ్డి, దుగ్గిన వెంకటయ్య, పొన్నెం కృష్ణయ్య, ఎర్రి నరసింహారావు, గణేషుల రవి, దుగ్గినేని గోపయ్య, కోసూరి సీతయ్య, మల్లిడు వెంకటయ్య, పడాల రత్తయ్య, యాకుబ్ పాషా పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మేడిపల్లి, ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**వికారాబాద్ జిల్లా ఎస్పి కోటిరెడ్డి**



వికారాబాద్ బ్యూరో 05 ఏప్రిల్ ప్రజాపాలన : జిల్లా పోలీస్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పి కోటి రెడ్డి.డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్బంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి కోటి రెడ్డి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ చరిత్ర లో కొద్ది మందికి మాత్రమే ఇట్టి అవకాశం లబిస్తుంది వాళ్ళు జీవితం లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉన్నత స్థానానికి వచ్చి అందరికీ ఆదర్శంగా నిలవడం జరిగింది. ఈయనతో పాటు బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు మరియు జ్యోతి రావు పూలే ఇదే నెలలో జన్మించినారు కావున ఇట్టి నెలను పవిత్ర మాసం గా భావించాలి అని,మహనీయుడు స్వతంత్ర సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త , భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా, ఉప ప్రధానిగా కూడా పనిచేశారు. పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారు. విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్ధ నాయకునిగా ఎదిగినారు.యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని కొనియాడారు. కావున డా.బాబు జగ్జీవన్ రామ్ ను మనం అందరం ఆదర్శంగా తీసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి శ్రీ ఎం.ఏ రశీద్, ఏఆర్ డిఎస్పి శ్రీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు నాగేశ్వర్ రావు మరియు శ్రీనివాస్, ఆర్ఐ లు డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 05, ప్రజాపాలన: ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మంగళవారం రోజున , మంచిర్యాల జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రఘునాథ్ , నాయకులు, కార్యకర్తలు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల,వేసి నివాళి అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పత్తి శ్రీనివాస్, నాగుల రాజన్న, చిప్పరి రాజ మల్లయ్య, పట్టి వెంకట కృష్ణ, ముదాం మల్లేష్, అర్థకొండ శ్రీనివాస్, బుద్దరపు రాజమౌళి, పల్లి రాకేష్, జాడి సత్యనారాయణ, తాళ్ళపల్లి వంశీ, తదితరులు పాల్గొన్నారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, | Rs 1,000/- |
| 2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, | Rs 1,000/- |
| 3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ | Rs 1,000/- |
| 4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ | Rs 2,000/- |
| 5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి | Rs 50,000/- |
| 6. గూడూరు సీతామహాలక్ష్మి , PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్ &CWC మెంబర్ అఖిల భారత అవయవ శరీర దాతల సంఘం వ్యవస్థపకురాలు, SPECT చైర్మన్. | Rs 1,00,000/- |
| 7.మండపాటి పరమనందకుమార్, అంబేద్కర్సేవ సమాజం. | Rs 2,000/- |
| 8.బండి ప్రేమ కుమారి, బాపట్ల | Rs 1,000/- |
| 9.నాగేంద్ర నాయక్, PARS కడప,రాజంపేట ఇంజనీర్స్ విభాగం సెక్రటరీ | Rs 1,000/- |
| 10.సీలం విద్యాసాగర్, సెక్రెటరీ & కారెస్పాండెంట్ ఎస్టీ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజ్ చిరాల | Rs 1,000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 06, ఏప్రిల్ 2022

## అప్పుల ఊబిలో తెలుగు రాష్ట్రాలు

'వనరులు లేవని భారీ ప్రాజెక్టులకు మోకాలు అడ్డవద్దు, ఉపాధి కల్పించేందుకు విధానాలను రూపొందించండి, పేదరికం పేరుతో అభివృద్ధికి అడ్డుకట్ట వేయవద్దు..' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల క్రితం దేశంలోని అత్యున్నత స్థాయి అధికారులకు స్పష్టం చేశారు. దాదాపు నాలుగు గంటల పాటు వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన 85 మంది ఉన్నతాధికారులతో ఆయన సుదీర్ఘంగా దేశ అభివృద్ధి గురించి చర్చించారు. కీలక రంగాలకు సంబంధించి విజన్ డాక్యుమెంట్లను రూపొందించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రాలకే కాదు, జిల్లాలకు కూడా రోడ్ మ్యాప్‌లను రూపొందించాలని, వచ్చే పాతికేళ్లలో జిల్లా యంత్రాంగాలే అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయని మోదీ అభిప్రాయం.ఒక వైపు ప్రధానమంత్రి దేశ సర్వతో ముఖ పురోగతి కోసం దీర్ఘకాలిక విధానాలు రూపొందిస్తూ, అభివృద్ధి ప్రాజెక్టులకు వనరుల కొరత లేదని స్పష్టం చేస్తుంటే అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆర్థిక వ్యవస్థలను అస్తవ్యస్తంగా మారుస్తున్నాయని ఉన్నతాధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే జరిగితే దేశం శ్రీలంకగానో, గ్రీసుగానో మారే అవకాశాలున్నాయని వారు గట్టిగా అభిప్రాయపడ్డారు. పంజాబ్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని, అక్కడి జనాకర్షక విధానాలు ఆర్థిక అరాచకత్వాన్ని సూచిస్తున్నాయని వారు అన్నారు. కేంద్రమే లేకపోతే ఈ రాష్ట్రాలు శ్రీలంక లాంటి పరిస్థితిని ఇప్పటికే ఎదుర్కొనేవని వారు అభిప్రాయపడ్డారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం పెట్టే ఖర్చుకు కొదవ లేదు, 2019-20తో పోలిస్తే 2021-22లో ఆ రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం ఎక్కువ అంటే రూ.2,29,779 కోట్ల మేరకు ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వం ఎన్నికల ముందు పసుపు-కుంకుమ లాంటి పథకాలు అమలు చేస్తే జగన్ సర్కార్ నిరుత్పాదక పథకాల ద్వారా, అర్హత, ఆర్థిక పరిస్థితితో నిమిత్తం లేకుండా ప్రభుత్వ డబ్బు పంచిపెట్టడం మూలంగా ఖర్చు విపరీతంగా పెరిగిపోయింది. అప్పులు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం మాత్రం కేవలం రూ.1,77,247 కోట్లు కాగా ఈ మొత్తం బడ్జెట్ అంచనాల కంటే రూ.43,433 కోట్లు తక్కువకు పడిపోయింది. ఏపీ రెవిన్యూ లోటు గత ఏడాది అక్టోబర్‌లోనే అంచనాలకు మించి 816.56 శాతం మేరకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వ అంచనా ప్రకారం రెవిన్యూ లోటు రూ. 5వేల కోట్లయితే అది రూ.40,828.59 కోట్లకు చేరుకుంది. ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రకారం 2022-23లో రాష్ట్ర రుణం రూ.4,59,394.35 కోట్లకు పెరిగిపోయింది. ఇది కాక వివిధ ప్రభుత్వ సంస్థలకు గ్యారంటీ ఇచ్చి రూ. 1,17,503 కోట్ల మేరకు అప్పులు చేసింది. వడ్డీలు కట్టడానికే రూ.21,805 కోట్లు ప్రక్కన పెట్టారు. ఇవన్నీ ఇలా ఉంటే, మొత్తం అసెంబ్లీకి చెప్పిన లెక్కల్లోనే తప్పులున్నాయని రాజ్యాంగ సంస్థ అయిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ తన తాజా నివేదికలో చెప్పడం గమనించాల్సిన విషయం. మొత్తం ఖర్చులో లక్షా 11 వేల కోట్లు అసెంబ్లీ అనుమతి లేకుండానే ఖర్చు పెట్టారని కాగ్ వెల్లడించింది. ట్రెజరీ కోడ్ నిబంధనలకు విరుద్ధంగా సరైన లెక్కా పత్రాలు లేకుండానే నిధుల వ్యయం చేశారని, కేంద్రం నుంచి వచ్చిన నిధుల్లో 30 శాతం మేరకు ఇష్టం వచ్చిన చోట్లకు మళ్లించారని తెలుస్తోంది. అనేక ఖాతాల్లో బడ్జెట్ అంచనాలకు పెట్టిన ఖర్చులకు పొంతన లేదు. రూ.48,534 కోట్ల మేరకు ఈ రకంగా స్వాహా చేసినట్లు తెలుస్తోంది. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ మూలధన వ్యయం ద్వారా, భారీ నిర్మాణ ప్రాజెక్టులను చేపట్టి ఆస్తుల కల్పన చేసిన దాఖలాలు ఏనాడూ కనిపించలేదు. నిర్దేశించుకున్న మొత్తం పెట్టుబడి వ్యయంలో 45 శాతం లక్ష్యాన్ని సాధించలేదు. ఆఖరుకు మహిళా స్వయం సహాయ బృందాలు చెల్లించిన రూ. 2100 కోట్ల మేరకు బీమాను కూడా రాష్ట్ర ప్రభుత్వం మళ్లించింది. జీవిత బీమా సంస్థ కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘించినందువల్ల తాము లబ్ధిదారులకు చెల్లించాలనే ఒప్పందం నుంచి ఉపసంహరించుకుంటున్నామని బహిరంగంగా ప్రకటించింది. ప్రతి రాష్ట్ర కార్పొరేషన్, విభాగాలు, బోర్డుల బ్యాంకు డిపాజిట్లను కూడా అనుత్పాదక వ్యయానికి మళ్లించారు. ఈ ఆర్థిక విధ్వంసక విధానాలనే కాగ్ తన నివేదికలో వెల్లడించింది. మూడో వంతు లెక్కలను సర్టిఫై చేసేందుకు అది నిరాకరించింది. ఏపీలో పరిస్థితి శ్రీలంక పరిస్థితిని సూచిస్తోందా?తెలంగాణలో కూడా పరిస్థితి ఏమంత గొప్పగా లేదు. 2020-21లో రాష్ట్ర అప్పులు రూ.2.5 లక్షల కోట్లను దాటిపోయాయి. ఎన్నిచోట్ల వీలైతే అన్ని చోట్ల తెలంగాణ సర్కార్ అప్పులు చేస్తోంది. రాష్ట్ర ద్రవ్యలోటు మిగులు ఆదాయం స్థితిని దాటిపోయి గత ఏడాది రూ.33,191 కోట్లకు చేరుకుంది. రెవిన్యూ వసూళ్లు పడిపోతుంటే రెవిన్యూ వ్యయం మాత్రం భారీగా పెరిగిపోతోంది. 2019-20లో రూ.6,254 కోట్లున్న రెవిన్యూ లోటు 2020-21 నాటికి రూ.22,298 కోట్లకు చేరుకుందని కాగ్ తెలిపింది. తెలంగాణలో బడ్జెట్ లెక్కలతో నిమిత్తం లేకుండా 2014-15 నుంచి ఇప్పటి వరకూ రూ.1,32,547 కోట్ల మేరకు అదనంగా ఖర్చు పెట్టారని, మొత్తానికి అసెంబ్లీ ఆమోదం లభించలేదని కాగ్ స్పష్టం చేసింది. కొన్ని శాఖలకు బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాన్ని కూడా పూర్తిగా ఖర్చుపెట్టని ఘనత తెలంగాణ సర్కార్‌కు దక్కుతుంది. మునిసిపల్, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, గృహనిర్మాణ శాఖ, సామాజిక సంక్షేమ శాఖ భారీ ఎత్తున నిధులను ఖర్చు పెట్టలేదు. ఆఖరుకు రైతులకు రుణ మాఫీ కోసం కేటాయించిన రూ.6,225 కోట్లలో కూడా రూ.213 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. గొప్పగా చెప్పుకుంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకానికి కూడా రూ. 5వేల కోట్లలో రూ. 500 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. తరుచుగా రిజర్వు బ్యాంకును వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌ల క్రింద అప్పులడగాల్సిన దుస్థితి తెలంగాణకు ఉన్నదని ఎంతమందికి తెలుసు? గత ఏడాది ఇలా రూ.69,453 కోట్ల మేరకు రిజర్వు బ్యాంకును ప్రాధేయపడి అప్పులు తెచ్చుకున్నారు, ఆదాయాలను పెంచుకోవడానికి మార్గాలు అన్వేషించడం కన్నా అప్పులు చేయడానికే రాష్ట్రం ప్రాధాన్యతనిస్తోందని కాగ్ స్పష్టంగా చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ వనరుల్లో 53.59 శాతం రుణాలనుంచే వస్తోందని, రాష్ట్ర ప్రభుత్వ చెల్లింపుల్లో నాలుగోవంతు రుణాలు తిరిగి చెల్లించేందుకే సరిపోతుందని ఎత్తి చూపింది. విచిత్రమేమంటే తమ ఆర్థిక వ్యవస్థను తాను చక్కదిద్దుకోలేక ముఖ్యమంత్రి కేసిఆర్ కేంద్రం ధాన్యం కొనలేదని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల దృష్టిని బిజెపికి వ్యతిరేకంగా మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు. జగన్, కేసిఆర్ లాంటి గురివింద గింజలకు తమ నలుపు ఎప్పుడూ కనిపించదు.


# రిజిస్ట్రేషన్‌కు ముందు విధిగా భూ సర్వే





తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని ప్రయత్నిస్తున్నది. ఐటి రంగంలోనూ, పారిశ్రామిక రంగంలోనూ తెలంగాణ సాధించిన, సాధిస్తున్న పురోగతి విదితమే. కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించడం వలన వ్యవసాయ రంగం కూడా బాగా అభివృద్ధి చెందే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రైతుబంధు వంటి పథకాలు రైతులకు కొంత ఉపశమనాన్ని ఇస్తున్నాయి. రైతు బీమా పథకం రైతులకు ఎంతో ఉపయోగకరం. ధరణి పోర్టల్ ద్వారా పారదర్శకత వచ్చింది. భూముల రిజిస్ట్రేషన్ అధికారాలను మండల రెవెన్యూ అధికారులకు ఇవ్వడం కూడా మంచి పరిణామమే. ఇంత చేసినప్పటికీ తెలంగాణ భూ పరిపాలనా వ్యవస్థలో కొన్ని మౌలిక సమస్యలున్నాయి. వాటిని గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే తెలంగాణను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లడం సాధ్యం కాదు. సేత్వారు, గ్రామపటం లేదా నక్ష, టిప్పన్లు చాలా కీలకమైన రికార్డులు. ఇవి ప్రతి గ్రామానికి ఉండాలి. 10,696 గ్రామాలకు గాను 5,109 గ్రామాలకు సేత్వార్లు లేవు. అవి లేనప్పుడు ఒక భూమి ప్రభుత్వ భూమా, పట్టా భూమా, పోరంబోకా అనే విషయం తెలియదు. 182 గ్రామాలకు పటాలు లేవు. ట్రావర్స్ సర్వే చేయనందువలన చాలా గ్రామ పటాలు లోపభూయిష్టంగా ఉన్నాయి. 39,41,652 టిప్పన్లు ఉండాలి. కాని 30,06,474 మాత్రమే ఉన్నాయి. ఈ రికార్డులన్నింటినీ జిల్లా స్థాయిలో భూమి రికార్డుల ఆఫీసులో బస్తాలలో భద్రపరుస్తారు. బస్తా అంటే బట్టతో కట్టిన మూట. రికార్డులు సాధారణమైన కాగితాల మీదనే రాశారు. 30 ఏళ్ల తర్వాత కొత్త సెటిల్‌మెంటు వస్తుందని అప్పట్లో భావించి ఉండవచ్చు. వంద సంవత్సరాలుగా అవసరమైన ప్రతిసారీ బస్తాని విప్పి మళ్లీ మూటకట్టడం వలన కాగితాల నాణ్యత తక్కువగా ఉండటం వలన రికార్డులు పూర్తిగా శిథిలమైనాయి. 2003-2008 మధ్య కాలంలో ఈ రికార్డులను స్కానింగ్ చేసి భద్రపరిచేందుకు గట్టి ప్రయత్నమే జరిగింది. కాని స్కానర్‌లో పెట్టడానికి పుస్తకాలు కుట్లు విప్పడం వల్ల రికార్డులు కొంత దెబ్బతిన్నాయి. స్కాన్ చేసినప్పటికీ కోర్టులు ఒరిజినల్ రికార్డు కావాలని అడుగుతాయి. మణికొండ జాగీరులోని 1654 ఎకరాలు ప్రభుత్వానిదేనని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఆ భూముల విలువ 50 వేల కోట్లకు పైనే ఉంటుంది. ఒరిజినల్ రికార్డులు లేకపోతే అత్యంత విలువైన ప్రభుత్వ భూములను రక్షించడం దాదాపు అసాధ్యం. మరో పెద్ద సమస్య ఏమిటంటే తెలంగాణలో పోరంబోకు భూములకు టిప్పన్లు లేవు. టిప్పన్‌లో కొలతలు ఉంటాయి. అవి ఖచ్చితంగా ఉంటాయి. ప్రభుత్వ, పోరంబోకు, అటవీ ప్రాంతాల నుండి భూమి శిస్తు రాదు కాబట్టి సర్వే ఖర్చుని తగ్గించుకోవడం కోసం అప్పట్లో అటువంటి భూములను సర్వేచేయాల్సిన ఆవశ్యకత లేదని నిర్ణయించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడిచినా ఇప్పటికీ తెలంగాణలో ప్రభుత్వ, పోరంబోకు భూములకు టిప్పన్లు లేవు. టిప్పన్లు లేకుంటే ఆ భూములకు రక్షణ లేనట్టే. కొంత మంది కబ్జాదారులు ప్రభుత్వ, పోరంబోకు భూములకు అనుకుని ఉన్న తమ పట్టా భూములకి సంబంధించిన టిప్పన్లను చించివేసి డిమార్కేషన్ (హద్దుల నిర్ణయం) కోసం ధరఖాస్తు చేస్తారు. టిప్పన్లు ఉండవు కాబట్టి లోపభూయిష్టమైన గ్రామ పటం ఆధారంగా సర్వే చేయించుకుని ప్రభుత్వ, పోరంబోకు భూములను తమ పట్టా భూమిలో కలుపుకుంటారు. తెలంగాణలో ప్రభుత్వ భూముల కబ్జాకి ప్రధాన ప్రక్రియ ఇది. రాయదుర్గం గ్రామంలోనే రికార్డులకీ, క్షేత్రస్థాయిలో స్థితికీ ప్రభుత్వ భూమి విస్తీర్ణంలో కొన్ని వందల ఎకరాల వ్యత్యాసం ఉంది. దాన్ని బట్టి సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. పట్టా భూముల టిప్పన్లు శిథిలావస్థలో లేకున్నప్పటికీ వాటిలో చాలా సమస్యలున్నాయి. అవి చదువుకున్న వాళ్లకి కూడా అర్థం కావు. టిప్పను మీద సర్వే నెంబరు ఉండదు. చాల్తా నంబరు అని ఒక సీరియల్ నంబరు ఉంటుంది. కొలతలు రూపాయలు, అణాల్లో ఉంటాయి. రూపాయి అంటే 11 గజాలు పొడవు, 32 లింకులు కలిగిన ఒక గొలుసు పొడవు. అణా అంటే 2 లింకులు. అంకెలు, అక్షరాలు తెలుగు, మరాఠీ, మోడీ, ఉర్దూ లిపిలో / పద్ధతుల్లో ఏ పద్ధతిలోనైనా ఉండవచ్చు.గత 30 సంవత్సరాలుగా సర్వే లేకుండానే నోషనల్ (ఊహాత్మక) సబ్ డివిజన్స్‌ని సృష్టించి పట్టాదారు పాసుబుక్కులు లక్షల సంఖ్యలో జారీ చేశారు. ఆ సబ్ డివిజన్లని పహాని, ఆర్ఓఆర్ 1బిలోకి ఎక్కించారు. నోషనల్ సబ్ డివిజన్స్ నిబంధనలకు విరుద్ధం. పాసుబుక్కులో ఒక సర్వే నెంబరు ఉంటే, ఆ రైతు వేరే సర్వే నెంబరులో ఖాస్తు చేస్తూ ఉంటాడు. కొంతమంది భూమిపై ఎలాంటి స్వాధీనం, అనుభవం లేకుండానే పాసుబుక్కుని కలిగి ఉంటారు. వాళ్ల దగ్గర భూమి కొన్నవాళ్లు వాటికి భూమి హక్కుల్లో ఆధారంగా ఋణాలు ఇచ్చిన బ్యాంకులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. భూముల విలువలు ఆకాశానికి చేరుతున్న నేపథ్యంలో ఏవిధమైన సర్వే గాని, తనిఖీ గాని క్షేత్ర స్థాయిలో నిర్వహించకుండా జారీ చేసిన పాసుబుక్కుల వలన అనేక వివాదాలు తలెత్తుతున్నాయి. భారీ సంఖ్యలో నకిలీ పాసుబుక్కులు కూడా ఉన్నాయి.మరో ప్రధాన సమస్య ఏమిటంటే తెలంగాణలో సర్ఫేఖాస్, దివానీ (ఖల్సా), యినాం, జాగీరు, కౌలుదారీ, సాదా బయనామా, దేవాదాయ, వక్ఫ్, గిరిజన, ఆర్ఓఎఫ్ఆర్ (అడవి) పోడు, భూదాన్, అటవీ, అసైన్‌మెంటు, సీలింగు లాంటి వివిధ రకాల భూములున్నాయి. వీటికి సంబంధించి చాలా తగాదాలున్నాయి. ఒక్కో రకం భూమికి ఒక్కో చట్టం ఉంటుంది. కొన్ని సందర్భాలలో ఒక భూమికే చాలా చట్టాలు వర్తిస్తాయి. ఒక్కో చట్టం కింద తగాదాలను పరిష్కరించడానికి ప్రత్యేక యంత్రాంగం (వివిధ స్థాయిల అధికారులు లేదా ట్రిబ్యునళ్ళు) ఉంటుంది. అనేక సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయి. మణికొండ జాగీరు వివాదం మారేడ్‌పల్లి, మహేంద్రహిల్స్ సర్వే నెంబరు 74 వివాదం, హఫీజ్‌పేట, జాగీరు భూముల వివాదాలు ఇలాంటి సమస్యలకు ప్రధాన తార్కాణం. హెచ్ఎండిఏ వేలం వేసిన ప్రభుత్వ భూముల విషయంలోనూ వివాదాలు తలెత్తాయి. పై నేపథ్యాన్ని పరిశీలిస్తే ప్రభుత్వం సదుద్దేశంతో కొన్ని పనులు చేసినప్పటికీ భూ పరిపాలన, భూమి రికార్డులు నిర్వహణ సవ్యంగా ఉన్నాయనుకుంటే పొరపాటే. అసలు మన దేశంలో భూముల రిజిస్ట్రేషన్ల వ్యవస్థ అధ్వాన్నంగా ఉంది. తెలంగాణ కూడా మినహాయింపేమీ కాదు. రిజిస్ట్రేషను సమయంలో భారీగా రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీని ప్రజలు చెల్లిస్తున్నప్పటికీ రిజిస్ట్రేషన్ వలన కొనుగోలుదారునికి ఎలాంటి భద్రత లభించడం లేదు. పట్టా భూమి సర్వే నంబరుతో రిజిస్ట్రేషను చేసి పక్కనున్న ప్రభుత్వ పోరంబోకు భూములను కొనుగోలుదారులకు అప్పగించవచ్చు. అమ్మిన తర్వాత కూడా అదే భూమిని మరో కొనుగోలుదారునికి అమ్ముకున్న కేసులు కోకొల్లలు. రిజిస్ట్రేషన్ కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి జాబితాలో ఉన్న అంశమైనప్పటికీ కేంద్రం ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సంస్కరణలు తీసుకురావడానికి ఆస్కారం ఉంది. 1907లో హైదరాబాద్ భూమి శిస్తు చట్టం వచ్చింది. ఇది సమగ్రమైన చట్టం. అందులో రెవెన్యూ, సర్వే అంశాలు రెండూ సమన్వయం చేయబడ్డాయి. 1958లో ఆంధ్ర ప్రాంతానికి చెందిన సర్వే సరిహద్దుల చట్టాన్ని తెలంగాణ ప్రాంతానికి వర్తింపచేశారు. 1971లో ఉమ్మడి రాష్ట్రానికి ఆర్ఓఆర్ చట్టం వచ్చింది. ఈ చట్టం రావడంతో 1907 చట్టం మరుగునబడిపోయింది. రెవెన్యూకి, సర్వేకి సమన్వయం 1958 నుండి లేకుండాపోయింది. ఆర్ఓఆర్‌కి, సర్వేకి ఒక సమీకృత చట్టాన్ని చేయవలసిన అవసరం ఉంది. ఆర్ఓఆర్ చట్టం వ్యవసాయ భూములకే పరిమితం. వ్యవసాయేతర భూములలో కూడా హక్కులను గుర్తించేందుకు వీలు కల్పిస్తూ ఆర్ఓఆర్ చట్టాన్ని సవరించవలసిన అవసరం ఉంది. భూపరిపాలనను మెరుగుపరచడానికి క్రింద పేర్కొనబడిన చర్యలను తీసుకుంటే బాగుంటుంది. 1) ప్రభుత్వ భూములన్నింటినీ సర్వే చేసి టిప్పన్లు తయారు చేయాలి. 2) టిప్పన్లు లేని పట్టా భూములకు కూడా సర్వే చేసి టిప్పన్లు తయారు చేయాలి. 3) ఉన్న టిప్పన్లను ఆధునికీకరణ చెయ్యాలి. కొలతలు మీటర్లు, సెంటీమీటర్లలో ఉండాలి. అంకెలు, అరబిక్ (అంతర్జాతీయ) పద్ధతిలో ఉండాలి. అక్షరాలు తెలుగు, ఉర్దూలో ఉండాలి. అక్షాంశ రేఖాంశాలు ప్రతి మూలకి ఉండాలి. ఒరిజినల్ టిప్పన్లలో తప్పులుంటే క్షేత్రస్థాయిలో పరిశీలన లేదా సర్వే నిర్వహించి సరిదిద్దాలి. 4) స్వాధీన అనుభవం ఆధారంగా ప్రతి పట్టా సర్వే నెంబరులోని భూమిని సర్వే చేసి తదనుగుణంగా పహాని, 1బి రికార్డులను సవరించాలి. 5) అసైన్‌మెంట్, సీలింగ్, భూదాన్, గిరిజన భూములను సర్వే చేసి అనర్హులను తొలగించి, అర్హులకు హక్కులు కలిగించాలి. 6) టిప్పన్ల ఆధునికీకరణకు, ప్రభుత్వ భూముల కొత్త టిప్పన్లకు, పహానీ / ఆర్ఓఆర్ 1బి రికార్డుల సవరణకు ఎంజాయ్‌మెంట్ ప్రకారం చేసే ఫోడి లేదా సబ్ డివిజన్ సర్వేకి చట్టబద్ధత కల్పిస్తూ రెవెన్యూ సర్వే అంశాలకు 1317 ఫసలీ హైదరాబాద్ భూమి శిస్తూ చట్టం లాగా ఒక సమీకృత చట్టాన్ని తీసుకురావాలి. 7) సర్వే చేయనిదే ఏ భూమినీ రిజిస్ట్రేషన్ చేయకూడదు. కర్ణాటకలో సర్వే తప్పనిసరి చేశారు. 8) వారసత్వంగా వచ్చిన భూములు పంచుకున్న భూముల విషయంలోనూ, సర్వే చేయకుండా ధరణి పోర్టల్‌లో ఎలాంటి మార్పులు చెయ్యకూడదు. 9) వ్యవసాయేతర భూములను ఆర్ఓఆర్ చట్టం పరిధిలోకి తీసుకురావాలి. 10) బిహార్ తరహాలో ఒక చట్టం చేసి భూమికి సంబంధించిన అన్ని వివాదాలను సివిల్ కోర్టు అధికార పరిధి నుండి తప్పించి ఒక డివిజన్ స్థాయిలో ఉండే డిప్యూటీ కలెక్టరుకు అప్పగించాలి. వివిధ రెవెన్యూ కోర్టులు ట్రిబ్యునల్ పరిధిలో ఉన్న అన్ని వివాదాలను పరిష్కరించే బాధ్యత ఈ డిప్యూటీ కలెక్టర్‌కే అప్పగించాలి. చట్టాల ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించాలి. రిజిస్ట్రేషన్ల శాఖ కేంద్ర ప్రభుత్వం, ఐఆర్‌డిఏ సహకారంతో టైటిల్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా కొనుగోలుదారులు కొనే ఆస్తికి బీమా భద్రత కల్పించాలి.

# సూర్యుడు - బాలుడు



బాలుడు :
మా నీటిని మాయ చేస్తావు
మా యేటిని యెండబెడతావు
నువ్వెందు కక్ష కడతావు?
నువ్వెందుకు శిక్ష వేస్తావు?

సూర్యుడు :
మీ నీటిని మూటలు కడతాను
మీ యేటికి ఊటలు పెడతాను
వాన కూనలను పంపించి
మీ మేనుకు స్నానం చేస్తాను!

బాలుడు :
మా గొంతులెండిపోతున్నాయి
మా నూతులింకుపోతున్నాయి
మా పంటలెండి పోతున్నాయి
మా వంటలాగి పోతున్నాయి

సూర్యుడు :
మీ చెంతకు మేఘాలొస్తాయి
మీ నూతులు నింపిపోతాయి
మీ పంటలు యింటికి వస్తాయి
కడుపు మంటను చల్లార్చేస్తాయి

బాలుడు :
గొడుగులు చేతికి యిస్తావు
పిడుగులునే కురిపిస్తావు
మాడు పగలగొడతావు
మా గూడు చెదర గొడతావు

సూర్యుడు :
ఎండకు గాలి సుడులు తిరిగినా
చెట్టుకు బిక్ష పెడతాను
పచ్చని పందిరి వేస్తాను
నులివెచ్చని దుప్పటినౌతాను!

బాలుడు :
ఆకాశంలో దీపంగా
ఆరని మారని దీపంగా
దిన సగభాగం కనిపిస్తూ
దోబూచులాడుతావెందులకు?

సూర్యుడు :
అడవులు నాశం చేసారు
ముడిచమురు మంటలను వేసారు
ప్లాస్టిక్కు పదేపది వాడారు
నా కిరణాల శక్తినే పెంచారు

బాలుడు :
నిజమే నిజమే మా తప్పిదమే
నీరు, గాలి కలుషితమే
పర్యావరణం విష సమమే
పాటిస్తామిక జాగృతమే!

– కిలపర్తి దాలినాయుడు

## మండల కేంద్రంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు



బోనకల్ ,ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేద్రం లో బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోనకల్ గ్రామ సర్పంచ్ సైదానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సైదా నాయక్ మాట్లాడుతు భారత ఉప ప్రధానిగా బాధ్యతలు తీసుకున్నటువంటి బాబు జగ్జీవన్ రావు దేశానికి ఎనలేని సేవలు చేశారని,అదేవిధంగా రాజకీయంగా యువత ముందుండి గ్రామాలను అభివృద్ధి పదంలో ఉంచాలని పిలుపునిచ్చారనీ అన్నారు. అందువల్ల ఈ రోజుల్లో కూడా మనం రాజకీయ చైతన్యం గా ఉండి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వాళ్ళను రాజ్యాధికార దిశగా పయనించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యార్లగడ్డ రాఘవ , ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ , బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు దారెల్లి రమేష్ ,స్వేరో జిల్లా అధ్యక్షుడు జగదీశ్ , వార్డు నెంబర్ ఉప్పర శ్రీను, గ్రామ యూవత, బిజెపి యువనేత బీపీ నాయక్, అంతోటి శివ కృష్ణ, అచ్యుత్, త్రినాధ్, ఈశ్వర్, నాని, బాబురావు, వేణు, ప్రసాద్,రమేష్ నాయక్, కిషోర్,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 10 న అమీర్ పేటలో అంగరంగ వైభవంగా శ్రీరామ కళ్యాణం : ఆకుల విజయ



హైదరాబాద్ (ప్రజా పాలన ప్రతినిధి) :అమీర్ పేట లో ఏప్రిల్ 10 న స్థానిక గురు గోవింద్ స్టేడియంలో శ్రీ రాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు నేషనల్ బీజేపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, కర్ణాటక రాష్ట్ర మహిళా మోర్చా ఇంచార్జ్,సనత్ నగర్ సీతారాముల కళ్యాణ మహోత్సవ కమిటీ నాయకురాలు ఆకుల విజయ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ శివ స్వామి హాజరవనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పెద్దల వలన రామ మందిరం కల సాకారం అయ్యిందని, తాను ఉత్తరప్రదేశ్ లో ఎన్నికల సమయంలో పర్యటించానని శ్రీరాముణ్ణి దేశం యావత్తు ఎంతగా పూజిస్తుందో ఉత్తరప్రదేశ్ లో పర్యటిస్తే తెలుస్తుందన్నారు. నూతన వధూవరులు ఈ సీతారాముల వారి కళ్యాణం కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కళ్యాణంలో పాల్గొనదలచిన వారు ముందస్తుగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీర్ పేట్ కార్పొరేటర్ కేతినేని సరళ,బీజేపీ సీనియర్ నాయకులు చరణ్ సింగ్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు



వికారాబాద్ బ్యూరో 04 ఏప్రిల్ ప్రజాపాలన : బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని వైఎస్ఆర్ టిపి జిల్లా అధ్యక్షుడు తమ్మలి బాల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలనా దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన గొప్ప యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఎంపిగా కేంద్ర మంత్రిగా ఉప ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. పేద దళిత కుటుంబంలో పుట్టి బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనకై పోరాడిన సంఘ భారతదేశ దళిత తొలి ఉప ప్రధాని భారత స్వాతంత్ర పోరాటంలో తమదైన పాత్ర పోషించి, సమాజ సమానత్వాన్నికై పాటుపడిన వ్యక్తి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టి వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి మామిడి సంగమేశ్వర్, జిల్లా మహిళా కన్వీనర్ పి.సుధారాణి, వికారాబాద్ టౌన్ ప్రెసిడెంట్ ఉప్పరి ప్రసాద్, వికారాబాద్ మండల అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, మర్పల్లి మండల అధ్యక్షుడు మురళీదర్ రెడ్డి వసంత్ కుమార్ రమేష్ నాగరాజు పార్టి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రావు జయంతి వేడుకలు..





పాలేరు ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధి :స్వాతంత్ర సమర యోధుడు, సంఘ సంస్కర్త భారత దేశ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి 115 జన్మదిన సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాత మధు, జెడ్ పి ఛైర్మెన్ లింగాల కమల్ రాజు,మేయర్ పునుకుల నీరజ, సూడ ఛైర్మెన్ బచ్చు విజయ్కుమార్, డాక్టర్ జగ్జీవన్ రావు, విగ్రహానికి పూలమాల వేచి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో లోఖమ్మం టౌన్అధ్యక్షుడు పడాల నాగరాజు , 59 వ డివిజన్ కార్పొరేటర్ బట్టపోతుల లలితా రాణి, టిఆర్ఎస్ నాయకులు బట్ట పోతుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి









వికారాబాద్ బ్యూరో 0 5 ఏప్రిల్ ప్రజాపాలన : మహనీయుల ఆశయ సాధనకు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతరత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డితో పాటు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిఖిల, వికారాబాద్, చేవెళ్ల శాసనసభ్యులు మెతుకు ఆనంద్, కాలె యాదయ్య, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ విజయ కుమార్, ఎంపీ పీ చంద్రకళ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళి కృష్ణ, బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్ లు పాల్గొని పూలమాలలతో నివాళు లర్పించారు. మహనీయుల జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర విద్యా శాఖ మాత్యులు పి.సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మహనీయులు జన్మించడం పండగ ఎా తా వ ం ణా ని సంతరించుకుంటుం దని ఆమె అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పాటు నందించడం తోపాటు ఈ దేశాన్ని ఎన్నో రకాల సేవలు చేయడం జరిగిందని ఆమె కొనియాడారు. మహనీయుల చూపిన బాటలో నడుస్తూ వారిని ఎప్పుడూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి గాను ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని మంత్రి అన్నారు. ప్రతి నిరుపేద దళిత కుటుంబాలు లక్షాధికారులను చేసే దిశగా ప్రభుత్వం దళిత బంధు అనే పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేయడం మొదలు పెట్టింది అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో జోనల్ విధానాన్ని ప్రవేశపెట్టి జిల్లా వాసులకే స్థానిక ఉద్యోగాలు లభించాలనే సదుద్దేశంతో రాష్ట్రంలో 80 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ ప్రక్రియను మొదలు పెట్టడం జరిగిందని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువత ఇట్టి నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు పొందేందుకు గాను నియోజకవర్గాల వారీగా పూర్తి ఉచిత శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. నియోజకవర్గ స్థాయిలలో స్థానిక శాసనసభ్యులు ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నారని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఎన్నెపల్లి చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటుకు అంచనాలను నివేదించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో శాశ్వత స్టడీ సర్కిల్ కు ప్రతిపాదించడం జరిగిందని దీనికి సంబంధించి త్వరలోనే శంకుస్థావన చేపట్టడం జరుగుతుంది మంత్రి అన్నారు. ధరణి సమస్య వల్ల చిన్న చిన్న రైతులు ఇబ్బందులు పడకుండా కలెక్టర్ కు స్వయంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ వివక్షకు గురవుతున్నట్లుగా వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కోటి రెడ్డి కి మంత్రి సూచించారు. వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సుదీర్ఘకాలంగా పార్లమెంట్ సభ్యులుగా కొనసాగారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కేంద్రంలో వివిధ శాఖల్లో పనిచేస్తూ తనదైన ముద్ర వేసుకోవడం జరిగిందని అదేవిధంగా ఎన్నో కార్మిక చట్టాలు తీసుకురావడానికి కృషి చేశారని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయులను కొందరికే పరిమితం చేస్తున్నారని వీరు అన్ని వర్గాలకు నాయకులని తెలిపారు. చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య ఉద్యమంలో తన పాత్ర పోషిస్తూనే వివక్షకు గురి అవుతున్న ప్రజల కోసం పోరాటం చేశారని అన్నారు. మహనీయుల చరిత్రలను వెలుగులోకి తీసుకురావడానికి గ్రామస్థాయిలో ప్రజలను చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. చిన్న చిన్న మనస్పర్థల విషయాలకు స్వస్తి పలకాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో కులాంతర వివాహాలు చేసుకున్న నాగులపల్లి సుచిత్ర భర్త ఉప్పరి సాయి కుమార్, బీర్ల మహేశ్వరి భర్త తోల్కట్ట రవీందర్ ఇరువురు జంటలకు 2 లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహక పత్రాలను మంత్రి చేతుల మీదుగా అందించారు. జయంతి ఉత్సవాల అధ్యక్షులు సంగీతం రాజలింగం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఆడిషన్ కలెక్టర్ మోతిలాల్, వికారాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి విజయ కుమారి, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం , ఎస్సీ కార్పొరేషన్ అధికారి బాబు మోజెస్, గిరిజన అభివృద్ధి అధికారి కోటాజి , బీసీ అభివృద్ధి అధికారి ఉపేందర్, జయంతి ఉత్సవాల కమిటీ కార్యదర్శి రవీందర్, సభ్యులు పెండ్యాల అనంతయ్య, భూమనోళ్ల కృష్ణ , ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆనందం, పెద్ది అంజయ్య, మల్లేష్, శివరాజ్, అడ్వకేట్ ఆనందం, మహిపాల్ , దళిత సంఘాల సీనియర్ నాయకులు భీమయ్య , అనంతయ్య, రామస్వామి లతో పాటు వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల దగ్ధం కేసులో నిందితులను పట్టుకుంటాం

### మంచిర్యాల డీసీపీ అఖిల్ మహాజన్




బెల్లంపల్లి, ఏప్రిల్ 5, ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణం లోని పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న జర్నలిస్టు బద్రి వెంకటేష్ కు చెందిన (స్విఫ్ట్ డిజైర్ కారు,హోండా లివో బైకు) రెండు వాహనాలను దగ్ధం చేసిన కేసులో నిందితులను పట్టుకోవడానికి ఎంతో చాకచక్యంగా వ్యవహరిస్తూ పూర్తిస్థాయిలో పలువురిని విచారిస్తునట్లు డిసిపి అఖిల్ మహాజన్ తెలిపారు. మంగళవారం పట్టణంలో" పీస్ "కమిటీ నియోజకవర్గ స్థాయి సమావేశానికి హాజరైన ఆయన సమావేశ అనంతరం ఆయన ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు , జర్నలిస్టు వాహనాలను దగ్ధం చేసిన కేసు దర్యాప్తు, వివరాలు ఆయన వెల్లడించారు. పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని, త్వరలోనే వాహనాల దగ్ధం కేసులో పాల్గొన్న నిందితులను పట్టుకుంటామని, వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని, అలాంటి వారందరిపై రౌడీషీట్లు ఓపెన్ చేయడమే, కాకుండా అవసరమైతే పీడీ యాక్ట్ లు కూడా, పెట్టనున్నట్లు ఆయన తెలిపారు.కేసు విచారణ, పురోగతిలో ఉన్న దృష్ట్యా, వారి వివరాలను ఇప్పుడే వివరించలేమని, త్వరలోనే నిందితుల పూర్తి వివరాలు వెల్లడించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఏసీపీ ఎడ్ల మహేష్,సీఐలు ముస్కెరాజు, బాబురావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. కేసు పురోగతి సాధించడంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరిస్తున్న బెల్లంపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ ను ,వన్ టౌన్ సిఐ, ముస్కే రాజును, కానిస్టేబుల్ లు సంపత్,మల్లేష్,రవి,శ్రీనివాస్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## ఉచిత శిక్షణలో చేరండి, ఉద్యోగాన్ని పొందండి

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్



బెల్లంపల్లి ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి: ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలకోసం నిరీక్షిస్తున్న యువత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వివిధ శాఖల్లోని ఉద్యోగాల భర్తీ లపై ప్రకటనలు ఇచ్చిన సందర్భంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతీ, యువకులకు, బెల్లంపల్లి శాఖ గ్రంథాలయంలో మూడు నెలలపాటు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు గాను, తగిన ఏర్పాట్లు చేస్తున్నామని మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్ మంగళవారం నాడు తెలిపారు. బెల్లంపల్లి గ్రంథాలయం లో 200 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని శిక్షణ పొందే యువతీ, యువకులు, ఏప్రిల్ 11వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణ పొందే వారికి శిక్షణ కేంద్రంలో లో మధ్యాహ్నం ఉచిత భోజనం సదుపాయం కూడా ఉంటుందని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ శిక్షణను నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులు, సద్వినియోగం చేసుకోని ఉద్యోగం సంపాదించు కోవాలని ఆయన తెలిపారు. వివరాలకు బెల్లంపల్లి లైబ్రెరియన్ ఉప్పు గోపి, 9908595082 కు గానీ సిబ్బంది ఇడిగిరాల శ్రీనివాస్,9642773700 ను, గానీ సంప్రదించాలని ఆయన తెలిపారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడతాయి




వేడివల్లి, ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :ఎండకాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి పేర్కొన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ 1వ డివిజన్ చెంగిచెర్ల ప్రధాన కూడళ్ళలో 3 చోట్ల స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో మరియు 5వ డివిజన్లో కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్ర కేంద్రాలను మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్, బింగి యొగేష్ యాదవ్, అంజి యాదవ్, మచని మహేష్ యాదవ్, బాబ్జి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




జన్నారం రూరల్, ఏప్రిల్ 05, ప్రజాపాలన: భారత మాజీ ఉప ప్రధాని, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని జన్నారం మండలంలోని అంబేద్కర్ సంఘ భవనంలో ఘనంగా నిర్వ హించామని సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాముక కమలాకర్ అన్నారు, మండల అంబేద్కర్ సంఘ వ్యవస్థాపకులు, బోర్లకుంట ప్రభుదస్ మండల అధ్యక్షులు సిటీమల భారత్ కుమార్ మంగళవారం మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఎంతో గొప్పవరని, ఏళ్ల సుదీర్ఘకాలం పాటు కేంద్ర మంత్రి వివిధ శాఖలలో విధులు నిర్వాహించారని, ఒక బీద కుటుంబంలో పుట్టి అంత స్థాయికి ఎదిగరని, అతనిని ఆదర్శంగా తీసుకొని దళిత సంఘ నాయకులు ముందుకు వెళ్లాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ జిల్లా ఉప అధ్యక్షులు మామిడిపెల్లి ఇందయ్య, ప్రధాన కార్యదర్శి రత్నం మాణిక్యం,పట్టణ అధ్యక్షులు దూమల్ల ప్రశాంత్, నాయకులు తల్లపెల్లి రాజేశ్వర్, బనవత్ ప్రకాష్,దూమల్ల రమేష్, మున్వర్ అలీ ఖాన్, తులిశా పతి, అమృతరవు, సృజన్, వెంకటేష్, రాజేష్, అరుణ్, శివ, రోహిదాస్,హేమంత్ తదితరులు పాల్గొన్నారు

## వై యస్ ఆర్ టి పి ఖమ్మం జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా మస్తాన్ పాషా



మధిర ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు వైఎస్ఆర్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మస్తాన్ పాషా ఎన్నిక పట్ల వైయస్సార్ నియోజకవర్గ నాయకులు అభిమానులు ఎన్నిక కావటం వల్ల అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ సోదరులు తెలంగాణ పార్టీ అధినేత వైయస్ షర్మిల ఆదేశాల మేరకు శ్రీ శ్రీ షేక్ మస్తాన్ పాషా ఖమ్మం జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా నియమించబడ్డాడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ మైనార్టీలో అండగా ఉంటూ నాకు ఇచ్చిన బాధ్యత నెరవేరుస్తానని వారు తెలిపారు అనంతరం ఈ బాధ్యత ఇచ్చినందుకు జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు అభినందనలు తెలిపారువాడుక రాజగోపాల్ ప్రోగ్రామ్స్ ఆర్డినేటర్ వైయస్సార్ తెలంగాణ పార్టీ తెలిపినారు.

## బొడ్డు రాముకి నివాళులర్పించిన యువజన కాంగ్రెస్ నాయకులు..



పాలేరు ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి :ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన నేలకొండపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొడ్డు రాము గారి కుటుంబానికి పరామర్శించి,బొడ్డు రాము గారి చిత్రపటానికి పూల మాల వేసి ఇ నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబానికి సహాయంగా 50 కిలోల బియ్యాన్ని ఇవ్వడం జరిగినది నాచేపల్లి గ్రామ %వాజ% కాలనీ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ నాయకులు గట్టిగొండ్ల వెంకన్న,పెడ్డపాక నరసింహారావు,నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యాతకుల శ్రీనాథ్,సోమపొంగు కిరణ్,రాయబరపు అశోక్, గట్టిగొండ్ల విజయ్,కర్రీ కృష్ణ,సంపంగి మహేష్, దేవపోంగు నాగరాజు,ముల్లంగి సుధాకర్,దేవాపొంగు నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# మాల్సూర్ తండాలో ఆరెంజ్, మ్యాంగో ఫ్రూట్ మార్కెట్ ప్రారంభం




తల్లాడ, ఏప్రిల్ 5 (ప్రజా పాలన న్యూస్):తల్లాడ మండలంలోని మాల్సూర్ తండా గ్రామ ప్రధాన రహదారి పక్కన ఆరెంజ్ మ్యాంగో ఫ్రూట్ యార్డ్ సోమవారం రాత్రి ప్రారంభమైంది. కల్లూరు, తల్లాడ మండలాలకు సుపరిచితులు షేక్. రఫీ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఈ యార్డును నిర్వహిస్తున్నారు. యార్డులో జిల్లాలోని ఎక్కడాలేని విధంగా నాగ్ పూర్ నుండి (బాబ్బ్యా బాయ్), రాజస్థాన్ నుండి (పునీత్ కిల్వానీ) బడా వ్యాపారులు ప్రత్యేకంగా వచ్చి మామిడి కాయలను రైతులకు సరసమైన ధరలకు కొనుగోలు చేస్తున్నారు. దళారులకు ఎవరికి ఎటువంటి కమిషన్లు ఇవ్వకుండా వ్యాపారులే ఇక్కడకి వచ్చి మామిడి కాయలను కొనుగోలు చేస్తున్నారు. తల్లాడ మండలం లోని అంజనాపురం, మల్సూర్ తండా, లక్ష్మతండ గ్రామాల్లో ఈ యార్డులను నిర్వహిస్తున్నారు.

**నమ్మకంతో వచ్చి మంచిధరను పొందండి..: ఆరెంజ్ యార్డు అధినేత రఫీ**

తల్లాడ, కల్లూరు రైతులతో పాటు జిల్లాలోని రైతులందరూ తమ సరుకును తీసుకొచ్చి అధిక ధరలు పొందాలని ఆరెంజ్ యార్డ్ అధినేత షేక్. రఫీ సూచించారు. ఎవరికీ ఎటువంటి కమీషన్లు ఇవ్వకుండా సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడికే ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు వచ్చి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. గతంలో హైదరాబాద్, వరంగల్, నాగపూర్, ముంబై తదితర సుదూర ప్రాంతాలకు రైతులు వెళ్లేవారని, ప్రస్తుతం అక్కడకు వెళ్ళకుండా ఇక్కడకే వారు వచ్చి కొనుగోలు చేస్తున్నారని వెల్లడించారు. రైతులు నమ్మకంతో వచ్చి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. జిల్లాలోని రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నూతనకల్లులో జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



తల్లాడ, ఏప్రిల్ 5 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రావు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, ఎస్ఎంసి చైర్మన్ చంద్రయ్య, నాయకులు తమ్మినేని పాపారావు, కళ్యాణపు వెంకటయ్య, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, బలవంతపు రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి



మధిర ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధి నియోజకవర్గపరిధిలో ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లివేమిరెడ్డి సుధాకర్ రెడ్డిలి ఆధ్వర్యంలో లిబాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లిస్వాతంత్ర్య సమర యోధుడులి, జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు లిబాబు జగ్జీవన్ రామ్ గారులి సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా, ఉప ప్రధానిగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం. సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్య మూర్తి, భారత్ మాజీ ఉపప్రధాని లిడాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్‌లి దళిత హక్కుల పరిరక్షకులు జగ్జీవన్ రామ్ జీవితం స్పూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దామని సూచించారు.సామాజిక న్యాయం కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం దళిత జాతిని జాగృతం చేసిందని అన్నారు..ప్రతి ఒక్కరు లిబాబు జగ్జీవన్ రామ్‌లి గారిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లిబండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి సర్పంచ్ భుసిపల్లి వెంకటరెడ్డి నాయకులు షేక్ ఇస్మాయిల్,షేక్ జానిభాషా,సామినేని హనుమంతరావు, కె పాండురంగారావు, ఆర్ నాగబాబు,కంచర్ల వెంకటనర్సయ్య, దేవరకొండ శ్రీను,డి రాజీవ్ గాంధీ,పిల్లి బోస్, యన్నం పిచ్చిరెడ్డి, జానకి శివయ్య,వి వెంకటరెడ్డి,గుడేటి బాబు,నంద్రు జనార్దన్,డి నారాయణ,కోట కృష్ణయ్య,పి వెంకటేశ్వరరావు,వర ప్రసాదులి తదితరులు పాల్గొన్నారు....

## జనశిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..



తల్లాడ, ఏప్రిల్ 5 (ప్రజాపాలన న్యూస్): పట్టణంలో శ్రీనివాసనగర్, చిన్న, పెద్ద మునగాల, 43వ డివిజన్ లో, బస్వపురం, వెంకటగిరి, తీర్దాల,కొణిజర్లలో ఉచిత వృత్తి నైపుణ్యాల శిక్షణకార్యక్రమాలను అందిస్తున్న జె యస్ యస్ సెంటర్లో బాబు జగజీవన్ రామ్ జయంతి దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై. రాధాకృష్ణ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి, అంటరాని తనం రూపుమాపడానికి, విద్యను అందించటానికి, అసమానతలు తిలగించడానికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, మైనారిటీ సంక్షేమ సంఘం నాయకులు యస్ కె షకీనా అతిధులుగా పాల్గొన్నారు.మహిళలందరికి ఆటలు,పాటలు,వ్యాసరచన పోటీలు నిర్వహించి, వీటిలో ప్రతిభ కనపరచిన వారందరికీ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవం జయప్రదం జేయాలి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ తేది 5 ప్రజాపాలన ప్రతినిధి :,ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని వైష్ణవి గార్డెన్స్లో భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల స్థాయి కార్యకర్తల సమావేశం మంగళవారం దండే శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించారు. రేపు జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవం గ్రామ, గ్రామాన మండల స్థాయిలో, మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలని,మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో అత్యధిక బీజేపీ కార్యకర్తలు నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కార్యకర్తలకు బిజెపి పార్టీ వనపర్తి జిల్లా ఇన్చార్జి బోసుపల్లి ప్రతాప్,జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి,బీజేపీ నాయకులు నాయిని సత్యనారాయణ,ముత్యాల భాస్కర్,యాదగిరి రెడ్డి లు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మొగిలి గణేష్, విష్ణువర్ధన్ రెడ్డి,మేకల సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శులు రావుల మల్లేష్,వేణుగోపాల్ రెడ్డి,మోర్చా అధ్యక్షులు బాబులు,శేఖర్ రెడ్డి, శ్వేత,విఠల్ రెడ్డి,బాల శివుడుగౌడ్ మండల కార్యదర్శులు బాలకిషన్,మల్లారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శేఖర్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 114 వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 114వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలి మాజీ ఉప ప్రధాని దేశంలో మొదటి వ్యక్తిగా గుర్తింపు పొందిన స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ దళితుల కోసం ఎన్నో సేవలు అందించిన మహనీయుడు ఎమ్మెల్యే కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్రవంతి చందు, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు కార్యదర్శి చిలుకల బుగ్గ రాములు, భాస్కర్ రెడ్డి మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రెడ్డి వేణు గోపాల్ రావు, సర్పంచులు కౌన్సిలర్లు యూత్ విభాగం అధ్యక్షులు కార్యదర్శులు టిఆర్ఎస్వి అధ్యక్ష కార్యదర్శులు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వసంతమ్మగారి సేవా సదనము మానసిక దివ్యాంగుల అన్న వితరణ



మధిర ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడుకర్తిశేషులు లికోమటిడి రంగారావులివర్ధంతి సందర్భంగావారి కూతురు . అల్లుడు లివేగినేటి శ్రీ వాణి ప్రసాద్‌లి సహకారంతో వారి కుమారుడు లికోమటి డి నరసింహారావు నాగ కళ్యాణి కోమటిడి శ్రీనివాసరావు జ్యోతికృష్ణ సేవ సదనం మానసిక దివ్యాంగులకు అన్న వితరణ చేశారుఈ అన్న వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగామధిర లిఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డిలి ఈఅన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు సమాజం లో అన్నిటికంటే వెనకబడిన వర్గం లోఉన్న వాళ్లను గుర్తించి వాటిలో ఉన్న నైపుణ్యాలనువెలికితీసి వారిలో ఆత్మవిశ్వాసం పెంచి స్వశక్తితో జీవించుటకు సమాజంలో ప్రతి ఒక్కరు చేయూత అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనాఉంది.ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ కె షీలారాము గారు మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు అన్న వితరణ చేసిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మడుపల్లీలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




మధిర ఏప్రిల్ 5 ప్రజా పాలం ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడుస్థానిక జడ్ పి ఎస్ ఎస్ మడిపల్లి లో హెచ్ఎం కే. పద్మావతి అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా మధిర మున్సిపల్ ఛైర్పర్సన్ మొండితోక లత , విశిష్ట అతిథిగా ప్రభాకర్ పాల్గొన్నారు. ఏం యు ఓ మాట్లాడుతూ విద్య వల్లే సమాజంలోని చీకటి తెరలు తొలగుతాయని, ముఖ్యంగా బాలికల విద్య ద్వారా సమసమాజాన్ని నిర్మించడం సాధ్యమౌతుంది అని అందరికీ విద్య యొక్క ఆవశ్యకతను తెలియచేశారు. ఛైర్పర్సన్ లతగారు మాట్లాడుతూ స్త్రీలు కూడా పురుషులతో సమానం గా అన్ని రంగాలలో విజయం సాధించడం విద్య ద్వారానే సాధ్యం అని తెలియచేశారు. మే నెలలో జరగబోయే %బాజ% పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల లో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు చలువాది ఆదెయ్య ట్రస్ట్ వారి సహకారంతో బుజ్జి గారు సహాయంతో బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. ఈ కార్యక్రమంలో బుజ్జన్న, ఓంకార్, కిరణ్, కౌన్సిలర్లు వరలక్ష్మి, కళ్యాణి, పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లదండ్రులు మరియుగ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం




మధిర ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు కర్తిశేషులు.గొకర్ల.చంద్రం ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు.ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ వైద్యులు. డాక్టర్ రామనాథంవిచ్చేసిఅన్నదానం నిర్వహించారు. అదేవిధంగా ఆశ్రమంలోఅనారోగ్యంతో ఉన్న వారికి వైద్య చికిత్సలు అందించారు.ఈ సందర్భంగా ఆర్ కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రామనాథం కి.అన్నదానం నిర్వహించిన వారి కుటుంబ సభ్యులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మల్లాది హనుమంతరావు 14వ వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు గారు. ఆర్కె పౌండేషన్ రెస్క్యూ టీం దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్ కె సుదర్శన్ రామారావు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 114 వ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధి :కందుకూరు మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 114 జయంతి ఘనంగా నిర్వహించారు కందుకూరు ఎంపీపీ మంద జ్యోతి పాండు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దళితులకు ఎంతో తోడ్పాటు అందించారని స్వాతంత్ర సమరయోధుడు దేశానికి పేరు ప్రఖ్యాతులు అందించిన ఘనత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దక్కిందని జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్ద రామయ్య, ఎగిరి సత్య, మాదాపూర్ సర్పంచ్ మంద సాయిలు, సిపిఎం మండల కార్యదర్శి చందు, మంద నరసింహ, బుడ్డోడిని నరసింహ, మధుకర్, నవీన్, శ్రీనివాస్, అనిల్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబురావు గొండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## ఉపాధి వేట

మా పక్కింటి కస్తూరి సత్తెయ్య నాకన్నా మూడేళ్ళు సీనియర్ బ్యాచ్. టీచర్ ట్రైనింగ్ చేసినప్పటికీ ఉద్యోగం రాకపోవడంతో కొంతకాలం ఆర్టీసి కండక్టర్‌గా పని చేశాడు. మా పక్కవీధి వేముల భూమరాజం రెండు సంవత్సరాలు సీనియర్ టీచర్ ట్రైనింగ్ చేశాడు. కానీ ఫెయిల్ అయ్యాడు. కస్తూరి సత్తెయ్య పాసయ్యాడు. నేను ఎసిసి చేసినప్పుడు నాకు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఇచ్చారు. ఆ సర్టిఫికెట్ ఉంటేనే, కండక్టర్ ఉద్యోగం ఇచ్చేవారు. నన్ను బుదిరికిచ్చి, బతిమాలి, నా ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ తీసుకుపోయి ఇంకు రిమోవర్‌తో నా పేరు మలిపేసి తన పేరు రాసుకొని కండక్టర్ ఉద్యోగం సంపాదించాడు సత్తయ్య. వేసవి సెలవుల్లో కస్తూరి సత్తెయ్య, ధర్మయ్య, నడిమెట్ల సత్తెయ్య తదితర సీనియర్లు బీడీ ఆకు కళ్ళాలమీద సూపర్‌వైజర్‌గా పనిచేయడానికి మంథని, మాదేపూర్, ఆదిలాబాద్, మహారాష్ట్ర, గడ్చిరోలి, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాలకు వెళ్ళి వస్తుండేవారు. ఆ ఎండల్లో గ్రామీణులు, ఆదివాసులు బీడీ ఆకు తెంపి కట్టలు కట్టి వీళ్ళకు ఇచ్చేవారు. వంద ఆకులున్న కట్టకు మూడు పైసలు కూలి ఇచ్చేవారు. మా మేనమామ బట్టలు నేస్తూనే శుక్రువారం, బుధవారం 'శుక్రువారం పూజలు చేస్తుండేవాడు'. బేతి ఆనందం బీడీ కంపెనీలో బీడీల ప్యాకింగ్ పనికి కుదురుకున్నాడు. ఉద్యోగం దొరికే దాకా జగిత్యాలలో వుంటూ అనేక వృత్తులు చేశాను. కామర్స్ ఆప్షనల్స్ చదవడం వల్లనైతేనేమి, అయిదో తరగతి నుండే పిప్పర్‌మెంట్లు అమ్మడం, కోడిపిల్లలు కొని సాదడం వల్లనైతేనేమి వ్యాపారంపట్ల మంచి అవగాహన ఉండేది. మా మేనమామ వద్ద వున్న ఆయుర్వేద 'వస్తుగుణ ప్రకాశిక' (మెటీరియా మెడికా) అనే ఉద్గ్రంథం బాగా చదివాను. ఫారుకీ దంత్‌మంజన్ వంటి చక్కని టూత్ పౌడర్ తయారు చేసి మార్కెట్ చేయాలని సంకల్పించాను. అందుకు సంబంధించిన దినుసులను ఎంపిక చేసుకున్నాను. అన్నిటికన్నా ముఖ్యమైనది తెల్లబర్రెంక ఆకు. ఆ ఆకును గోధుమ రంగు వచ్చే దాకా వేయించి దంచి ఇతర దినుసులు కలిపి టూత్‌పౌడర్ తయారు చేయడం. తెల్లబర్రెంక ఆకు ఎక్కడ దొరుకుతుంది అని ఆరా తీశాను. జాప్తాపురం వెళ్లి మా పెదనాన్నలను తెల్లబర్రెంక ఆకు కోసం అడిగాను. తెల్లబర్రెంక చెట్లు తాడి చెట్లను పెనవేసుకొని పెరిగేవి. వాటిని ఎక్కడం కష్టం. అయినా చాలినంత తెంపి ఇచ్చారు. నేను మట్టి కుండ మంగలంలో ఆకు వేయించాను. ఇంటివెనుక సాయిమానులో వేయించిన ఆకు ఒక గంపలో పెట్టి స్నానానికి వెళ్లాను. నేను స్నానానికి వెళ్లి వచ్చే సరికి మొత్తం ఆకు కాలి బూడిదైపోయింది. అమ్మ అందులో నిప్పురవ్వ పుట్టి కాలిపోయి వుంటుందని చెప్పింది. గంపతో సహా కాలి బూడిదైన ఆ ఆకు బూడిదను అమ్మ ఎత్తి పెట్టి పళ్లు తోముకుంది. ఊడిపోయే పళ్లు గట్టిపడ్డాయి. చాలా సంతోషం వేసింది. ప్రయోగం విఫలమైనా అనుభవం దక్కింది. మళ్లీ ఆకు కోసం ప్రయత్నించలేదు. అది చాలా కష్టంగా లభించడమే కారణం. చిన్న తరహా కుటీర పరిశ్రమల గురించి ఒక గ్రంథం వెలువడిందని తెలిసి ఎమ్.ఓ. చేసి తెప్పించాను. చిన్న పెట్టుబడితో కొవ్వుత్తుల తయారీ ప్రారంభించవచ్చని అన్పించింది. ఢిల్లీ నుండి రేడియోలను తెప్పించి అమ్మాలనుకున్నాను. డెమో పీస్ తెప్పించాను. అది నేషనల్ ఎకో, ఫిలిప్స్, మర్ఫీ రేడియోలతో పోటీలో నిలదొక్కుకోలేదు. దాంతో అది మాకే ఇంటి రేడియోగా మిగిలిపోయింది. రేడియో అంటే సిలోన్ పాటలు, ఆకాశవాణి, కార్మికుల కార్యక్రమం, సినిమా పాటలు ప్రాచుర్యం పొందాయి. మేము బీడీలు చేస్తూ కార్మికుల కార్యక్రమం తప్పకుండా వినే వాళ్లం. కార్మికుల కార్యక్రమం వచ్చే లోపే బీడీ కంపెనికి చేరి తంబాకు పోయించుకొని బీడీలు మొదలెట్టడానికి ప్రయత్నించే వాళ్లం. నేను బీడీలు చేస్తున్నప్పుడు తమ్ముడు గోపాల్ బీడీలకు దారం కడుతుండే వాడు. ఏ వ్యాపారం ప్రారంభించాలన్నా, కుటీర పరిశ్రమ ప్రారంభించాలన్నా పెట్టుబడి సమస్య ముందుకు వస్తుండేది. పెట్టుబడి వున్న వారే ఎదగాలా? వున్న వాళ్లే మరింత ఎదగాలా? పెట్టుబడి లేని వాళ్లకు ఎవరైనా పెట్టుబడి పెట్టే అవకాశం లేదా? పెట్టుబడి లేనివాళ్లు ఎంత చదువుకున్నా జీతగాళ్లుగా, కూలీలుగానే వుండిపోవాలా? ఇలాంటి ప్రశ్నలు కలుగుతుండేవి. వ్యాపార శాస్త్రం, అర్థశాస్త్రం పాఠ్యాంశాల్లో చదవడం వల్ల వ్యాపారం చేయాలని ఏదైనా ఉత్పత్తి రంగంలో ప్రవేశించాలని ఉత్సాహంగా వుండేది. కానీ పెట్టుబడి సమస్య ఎప్పుడూ ఎదురయ్యేది. వీటన్నిటిలో ఒక న్యూనతతో పాటు ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ కోసం ఉత్సాహం కూడా అంతస్సూత్రంగా కొనసాగుతుండేది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# ఉద్యమాల గడ్డపై,రైతన్నల కోసం మరో ఉద్యమం: వి.జగదీశ్వర్ గౌడ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్



ప్రజా పాలన శేరిలింగంపల్లి న్యూస్:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసిఆర్ పిలుపుమేరకు, మంత్రివర్యులు శ్రీ.కేటీఆర్ దిశానిర్దేశంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ ,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ.డాక్టర్.జి.రంజిత్ రెడ్డి గాఆదేశాలు మేరకు హాఫీజ్ పెట్/ మాదాపూర్ డివిజన్ల కార్పొరేటర్లు .శ్రీ.వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా,తెలంగాణ రైతాంగ పక్షాన ఈరోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీ చౌరస్తాలో కార్యాలయం ధర్నా నిర్వహించడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో కోటి ఎకరాలకు సాగునీరు అందించి రైతుల పక్షాన నిలబడిన మహా నేత కేసీఆర్ అని,వడ్ల కొనుగోలుకు కేంద్రంపై రైతన్నలు నాగళ్లు ఎత్తడానికి సిద్ధపడ్డారని.తాము పండించిన వడ్లు కొనేదాకా ఉద్యమించడానికి సమాయత్తమయ్యారని.టీఆర్ఎస్ నేతృత్వంలో ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు,వడ్ల కొనుగోళ్ల విషయంలో కేంద్రంతో అమీతుమీ తేల్చుకునేందుకు టీఆర్ఎస్ సిద్ధమైందని,వడ్ల పోరుకు సై అన్నది. సోమవారం మండల కేంద్రాల్లో దీక్షలతో మొదలయ్యే పోరాటం 11వ తేదీన ఢిల్లీలో నిర్వహించే దీక్షతో రణ నినాదం చేయనున్నదని.యాసంగిలో వరి వేయాలని,సీఎం కేసీఆర్‌తో సంబంధం లేకుండా ధాన్యాన్ని కేంద్రంతో కొనిపిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రైతులను రెచ్చగొట్టిన వీడియోలను ప్రజలు,రైతుల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వాళ్ల అసలు రూపం బట్టబయలుచేయాలని టీఆర్ఎస్ పార్టీ నిర్ణయించిందని. సీఎం కేసీఆర్ ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించడానికి ప్రయత్నిస్తే బీజేపీ నేతలు వరివేసేలా రెచ్చగొట్టి ఇప్పుడు మాత్రం చేతులు ఎత్తేసిన వైనాన్ని రైతులకు టీఆర్ఎస్ నేతలు వివరించనున్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్ల సంజీవ రెడ్డి,బలింగ్ యాదగిరి గౌడ్, హాఫీజ్ పెట్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బలింగ్ గౌతమ్ గౌడ్,మాదాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ సాంబశివరావు,మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ హుస్సేన్,వార్డ్ సభ్యులు కనకమామిడి వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్,నాయకులు రెహ్మాన్,అనిల్ కావూరి,శ్రీనివాస్,ఖాసీం,శ్యామ్,ప్రభు,సుధాకర్,లక్ష్మణ్,రవి,సంజు సాగర్,ముక్తర్,తైలి కృష్ణ,కేశవులు, రామకృష్ణ, యాదగిరి, రంగస్వామి, అంకా రావు,ముజీబ్, పాషా,శ్రీనివాస్ నాయక్,మహిళలు షేబన,పద్మ,కరీనా బేగం,రుకసనా బేగం తెరాస సీనియర్ నాయకులు,తెరాస కార్యకర్తలు, నాయకులు,యువ నాయకులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## హబాబు జగ్జీవన్ రామ్ కి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి




మధిర ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యం లోమంగళవారం నాడు మండల కాంగ్రెస్ కార్యాలయం లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్‌లి పట్టణ కాంగ్రెన్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తాలి ఆధ్వర్యంలో లిబాబు జగ్జీవన్ రావ్‌లి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ . సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా, ఉప ప్రధానిగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం. సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన చైతన్య మూర్తి, భారత్ మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ దళిత హక్కుల పరిరక్షకులు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిగా మనందరం బడుగువర్గాల అభ్యున్నతి కోసం కృషి చేద్దామని సూచించారు.సామాజిక న్యాయం కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం దళిత జాతిని జాగృతం చేసిందని అన్నారు..ప్రతి ఒక్కరు బాబు జగ్జీవన్ రామ్ ని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణులి మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్లు లికోన ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావులి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్‌లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు లిపారుపల్లి విజయ్ కుమార్‌లి మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావులి మువ్వ వెంకయ్య బాబు పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు లిషేక్ బాజీలి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్‌లి పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు లిబిట్ర ఉద్దండయ్యాలి లిఆదూరు శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు లిమాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, షేక్ ఇస్మాయిల్‌లి లివాసంశెట్టి జనార్దన్ రావులి మొదలగువారు పాల్గొన్నారు....

## వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రాం: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

మధిర ఏప్రిల్ 5 ప్రజా ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాడు టిఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య అతిథి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపలు హోదాల్లో జీవితాంతం ప్రజా సేవలో ఉన్న ప్రజా నాయకులు బాబూ జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించిన లిజడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజువెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రాం అని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు పేర్కొన్నారు. మంగళవారం నాడు బాబూ జగ్జీవన్ రాం 115వ జయంతి సందర్భంగా మధిర పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత పార్లమెంట్ లో నలభై ఏళ్లు పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా ఆయన సేవలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థ ఏర్పాటుకు బాబూ జగ్జీవన్ రాం కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. జవహర్ లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం లో అతి పిన్న వయస్కుడైన మంత్రి గా ఆయన బాధ్యతలు చేపట్టారని గుర్తు చేశారు బాబుజీ గా ఆప్యాయంగా పిలవబడే బాబూ జగ్జీవన్ రాం దేశ స్వేచ్ఛ కోసం పోరాడుతూ అణగారిన వర్గాల కోసం చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయని తెలిపారు. భారత రాజ్యాంగ సభ్యులు గా కూడా ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు ఆయన శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు ఎంపీపీ లలిత వెంకన్న రాఘవ జయకర్ రావూరు శ్రీనివాస్ మార్కెడ్ యాడ్ చైర్మన్ నాగేశ్వరరావు భాస్కర్ రెడ్డి ఇందిరా హరీష్ వార్డు కౌన్సిలర్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 114వ జయంతి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రం లో బాబుజగ్జీవన్ రామ్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన యువ నాయకులు చిలుక మధుసూదన్ రెడ్డి.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్అతిచిన్న వయసులోనే తొలిప్రధాని పండిట్ జవహర్లార్ నెహ్రూ ప్రభుత్వంలో కార్మిక శాఖామంత్రిగా, తరువాత కాలంలో కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం వంటి కీలక శాఖల బాధ్యతలను నిర్వహించారు. తరువాత కాలంలో భారత ఉపప్రధానిగా దేశానికి అద్వితీయమైన సేవలను అందించారు.దళితులకు రాజ్యాంగం ద్వారా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ హక్కులను ప్రసాదిస్తే.. వాటిని చట్టరూపంలో అమలు చేసేందుకు జగ్జీవన్ రామ్ చేసిర హక్కులను రాజ్యాంగంలో అంబేడ్కర్ పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలుచేయడానికి జగ్జీవన్‌రామ్ చేసిన కృషి ఎప్పటికీ మరిచిపోలేనిది. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు జడల రవీందరరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిది కొండ్రు ప్రవీణ్, కౌన్సిలర్స్ పంది శంకర్.. నరాల విశాల సాగర్.. సుల్తానా బేగామ్.. యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ తాళ్ళ బాలశివుడు గౌడ్...ఇబ్రహీంపట్నం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంకాల కరుణాకర్.గౌస్. ఫెరోజ్. పెద్దిగారి శ్రీకాంత్.యాదగిరి.. సోప్పరి రవికుమార్.ఎన్ను భరత్ రెడ్డి. నంద కిషోర్. కిరణ్. జగన్.అమర్.వినోద్ పంది యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో డా.బాబు జగ్జీవన్ రామ్ గారి 114 వ జయంతి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలో ఆరుట్ల గ్రామ పంచాయితి ఆవరణంలో భారత మాజీ ఉప ప్రధాని డా బాబు జగ్జీవన్ రామ్ గారి 114వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, వారి అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారు అని, అలాగే దీర్ఘకాలిక పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసారు, అణగారిన దళిత వర్గాల కోసం ఎంతో పోరాటం చేశారని, అంటరానితనానికి సమానత్వం కల్పించేందుకు ఎంతో కృషి చేసారని వారు అన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో లిఉప సర్పంచ్ పాండా జంగయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ , వార్డు సభ్యులు మోహన్ రెడ్డి, స్వప్న సురేష్, తులసి లచ్చిరాం, పిఎసిఎస్ డైరెక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంగాళ్ల యాదయ్య, ఏండి. సలాం, గుడ్డిమల్ల చంద్రయ్య, కంబాలపల్లి భాస్కర్, ఉదరి నర్సింహా, లక్ష్మీకాంత్ రెడ్డి, బుతరాజు జంగయ్య,సుంకరి ప్రవీణ్, అనిల్ రాజు, లక్ష్మా నాయక్, యాదగిరి రెడ్డి, బాబు రావు,లి తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 114వ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో బాబు జగ్జీవన్ రామ్ 114 జయంతి సందర్భంగావిగ్రహం కి పూలమాల వేసి ఘనంగా వేడుకలు జరిగాయి ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు జక్కారావ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమానికి తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి జలమోని రవీందర్, చింతకింది చక్రపాణి, పార్లమెంటు యూత్ అధ్యక్షులు జక్కకరుణాకర్ రెడ్డి, బొమ్మకంటి అశోక్, వీరాచారి, రావుల వీరేశం, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి



.ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధి :ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోడ. సామేలు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 5 19 0 8 న జన్మించి ఉన్నత చదువులు చదువుకొని వెనుకబడిన వర్గాల కొరకు భారత పార్లమెంటు లో 30 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా భారత ఉప ప్రధానిగా ఉండి 19 35 లో అంటరాని వారికి సమానత్వం కోసం ఆల్ ఇండియా డి ప్రె స్ట్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలకపాత్ర పోషించాడు .భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక శాఖ మంత్రిగా మరియు భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా కొనసాగాడు 1977లో కాంగ్రెస్ పార్టీ ని విడిచి కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీ పెట్టి జనతాపార్టీతో జత కట్టాడు .నేటికీ సామాజిక న్యాయం సమానత్వం బడుగు బలహీన వర్గాలకు రాని పరిస్థితి ఉంది. జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంటరానితనం సమానత్వం కుల నిర్మూలన కొరకు పోరాటం చేయాలని కోరారు .ఈ కార్యక్రమం ఇబ్రహీంపట్నం కెవిపిఎస్ మండల కార్యదర్శి మేడిబావి. ఆనందు టౌన్ కన్వీనర్ .వీరేశం టౌన్ సి ఐ టి యు కన్వీనర్ సిహెచ్ .ఎల్లేశా సి ఐ టి యు రూరల్ కన్వీనర్ సిహెచ్. బుగ్గ రాములు నాయకులు బి యాదగిరి పి ఎన్ ఎం జిల్లా కార్యదర్శి జి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆ స్టార్ హీరో కోసం సీన్ లోకి ప్రభాస్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో భారీ యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ 'తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొద్ది భాగం షూటింగ్ పూర్తయింది. ప్రభాస్ మ్యాన్లీ లుక్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. 'కేజీఎఫ్' యాక్షన్ ని మించి 'సలార్' లో యాక్షన్ స్టంట్స్ పీక్స్ లో ఉంటాయని మరోవైపు అంతే జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రభాస్ మ్యాన్లీ లుక్ కోసం ఎంతో శ్రమించాల్సి వస్తోంది అన్నది వాస్తవం.'రాధేశ్యామ్' లో లవర్ బోయ్ పాత్ర నుంచి ట్రాన్స్ఫర్మేషన్ కష్టమైనప్పటికి తప్పని పరిస్థితి. అందుకోసం ప్రత్యేకమైన డైట్ ..నియమ నిబంధనలతో డార్లింగ్ లుక్ పరంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో జగపతి బాబు రాజ్ మన్నార్ అనే పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. 'సలార్' లో ప్రభాస్–జగపతిబాబు పాత్రల మధ్య వచ్చే సన్నివేశాలు ఇంటెన్స్ మోడ్ లో ఉంటాయని తెలుస్తోంది.ఇంకా కొన్ని పాత్రలకు సంబంధించిన వివరాల్ని యూనిట్ గోప్యంగా ఉంచింది. అయితే ఈ సినిమాలో మలయాళం స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ముందుగా ఓ కీలక పాత్రకి లాక్ చేసిన సంగతి తెలిసిందే. కానీ కోవిడ్ కారణంగా షూటింగ్ ఆలస్యం కావడం సహ పృథ్వీ రాజ్ ఇతర కమిట్ కారణాలుగా 'సలార్' నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.దీంతో ఆ పాత్రని ఎవరితో ఫుల్ ఫిల్ చేస్తారు? అన్న ప్రచారం అప్పట్లో సాగింది. అయితే ప్రభాస్..ప్రశాంత్ నీల్ పట్టుబట్టి పృథ్వీరాజ్ నే మళ్లీ ఒప్పించినట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో మలయాళం స్టార్ రివీల్ చేసారు. ప్రశాంత్ తో పాటు.. 'సలార్' నిర్మాతలతో మంచి పరిచయం ముందు నుంచి ఉంది. 'కేజీఎఫ్' ని మలయాళంలో నేనే రిలీజ్ చేసాను. గత ఏడాదే 'సలార్' లో నటించాలని ప్రశాంత్ అడిగారు.పాత్ర నచ్చడంతో నేను కూడా అంగీకరించాను. కానీ తర్వాత వేర్వేరు కారణాలు సహా డేట్ల సమస్య తలెత్తడంతో తప్పుకున్నాను. కానీ తర్వాత ప్రశాంత్ తో పాటు ..ప్రభాస్ కూడా స్వయంగా నన్ను కలిసి సినిమా చేయాలని అడిగారు. దీంతో తప్పక డేట్లను సర్దుబాటు చేసుకుని 'సలార్' కోసం ఒప్పుకున్నానని తెలిపారు. పృథ్వీరాజ్ తొలిసారి తెలుగులో 'పోలీస్ పోలీస్' అనే సినిమాలో నటించారు.

## మరో రెండు క్రేజీ ప్రాజెక్ట్స్ కి సైన్ చేసిన రష్మికా.?



మన టాలీవుడ్ లో ఉన్నటువంటి స్టార్ హీరోయిన్స్ లో యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్ట్రెస్ రష్మికా మందన్నాది ఒక ప్రత్యేక స్థానం అని చెప్పాలి. తన మొదటి సినిమా నుంచే మంచి ఫేమ్ తో ఆనతి కాలంలోనే భారీ ఆఫర్స్ అందుకొని ఇప్పుడు చాలా బిజీగా ఉంది. అయితే ఈరోజు ఈ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ బర్త్ డే కావడంతో సినీ వర్గాల్లో ఆమెకి విషెష్ వెల్లువెత్తుతుండగా ఇంకో ఇంట్రెస్టింగ్ టాక్ ఈమె లైనప్ పై బయటకొచ్చింది.దీని ప్రకారం అయితే రష్మికా ఇప్పుడు మరో రెండు క్రేజీ ప్రాజెక్ట్స్ కి సైన్ చేసినట్టు తెలుస్తుంది. తెలుగు మరియు తమిళ భాషల్లో అందులోని రెండు భాషలకి చెందిన ఇద్దరు స్టార్ హీరోల సినిమాకి ఓకే చెప్పినట్టు తెలుస్తుంది. అలాగే రానున్న రోజుల్లో ఇవి అనౌన్స్ కానున్నాయని వినికిడి. మరి ఆ సినిమాలు ఏంటో హీరోలు ఎవరో తెలియాల్సి ఉంది. ప్రస్తుతం అయితే రష్మికా పలు బాలీవుడ్ సినిమాలు మరియు తెలుగులో పుష్ప పార్ట్ 2 లాంటి భారీ సినిమాల్లో బిజీగా ఉంది.

# ఆస్కార్ విన్నింగ్ రీమేక్ లో మేజర్



అడవి శేష లో మల్టీ ట్యాలెంట్ గురించి చెప్పాల్సిన పనిలేదు. మంచి నటుడే కాదు.అంతకు మించి రైటర్. తనలో ఆ ప్రతిభనే శేషని అంతటి వాడిని చేసింది. నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు దక్కిందంటే డిఫరెంట్ అటెంప్ట్ లనే కారణాలుగా చెప్పొచ్చు. తనలో ఆ లక్షణమే సూపర్ స్టార్ మహేష్ లాంటి స్టార్ హీరోతోనే షెభాష్ అనిపించుకునేలా చేసింది. మహేష్ బ్యానర్లోనే సినిమా చేసే స్థాయికి రీచ్ అయ్యాడు.ప్రస్తుతం జీఎంబీ ప్రొడక్షన్స్ లో 'మేజర్' చిత్రంలో అడవి శేష నటిస్తోన్న సంగతి తెలిసిందే. మేజర్ ఉన్ని కృష్ణన్ జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇటీవలే రషెస్ చూసిన మహేష్ శేషుని పెర్ఫార్మెన్స్ ని ఆకాశానికి ఉత్తేసారు. ఇప్పుడున్న యువ హీరోలలో అరుదైన నటుడు అంటూ కీర్తించారు. 'గుఢచారి'..'ఎవరు' లాంటి చిత్రాలు శేషుకి నటుడిగా మంచి పేరు తీసుకొచ్చాయి. సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రాలతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చాడు. ఆ కాన్ఫిడెన్స్ తోనే 'మేజర్' లో నటించే అవకాశం మహేష్ ఆ యంగ్ హీరోలకి కల్పించారు.తాజాగా శేష ఓ ఇంటర్వ్యూలో మరో ఆసక్తికర విషయాన్ని రివీల్ చేసారు. త్వరలో ఆస్కార్ విన్నింగ్ మూవీలో నటిస్తున్నట్లు తెలిపారు. ఆస్కార్ విన్నింగ్ మూవీని తెలుగులో రీమేక్ చేస్తున్నట్లు వెల్లడించారు. అతి త్వరలోనే ఆ ప్రాజెక్ట్ పూర్తి వివరాలు ప్రకటిస్తామని తెలిపారు. దీంతో అనౌన్స్ మెంట్ పై అప్పుడే ఉత్కంఠ మొదలైంది.శేష రీమేక్ చేయబోయే ఆస్కార్ చిత్రమేంటి? ఏ విదేశీ చిత్రమంటూ ఆసక్తికర డిబేట్ మొదలైపోయింది. సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రాలతో శేషు తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ని క్రియేట్ చేసుకున్నాడు. ఆ క్రేజ్ నే ఉత్కంఠకు దారి తీస్తుంది. అయితే ఈ సినిమా ప్రారంభం అవ్వడానికి సమయం పట్టే అవకాశం ఉంది. 'మేజర్' మే 27న రిలీజ్ అవుతుంది.అనంతరం ఏడాది చివర్లో 'గుడాఛారి–2' లో నటిస్తాడు. అలాగే 'హిట్' సీక్వెల్ షూటింగ్ కూడా పూర్తి చేసాడు. ఇంకొన్ని పనులు బ్యాలెన్స్ ఉన్నాయి. వాటిని పూర్తిచేసి ఆ సీక్వెల్ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. శైలేష్ కొలను ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నేచురల్ స్టార్ నాని నిర్మాణ సంస్థ వాల్ పోస్టర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఇంకా కొత్త ప్రాజెక్ట్ లకు సంబంధించి అగ్ర నిర్మాణ సంస్థలతో చర్చలు జరుపుతున్నారు. కాన్సెప్ట్ బేస్డ్ చిత్రాల్ని నిర్మిస్తోన్న జీఏ–2 లాంటి సంస్థలు శేషుతో సినిమా నిర్మించడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు గతంలో ప్రచారం సాగిన సంగతి తెలిసిందే. అలాగే దిల్ రాజు.. మైత్రీ లాంటి సంస్థలు కూడా కంటెంట్ చిత్రాల్ని నిర్మించాలని ఉత్సాహం చూపిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఆ జానర్ చిత్రాలకు ప్రేక్షకుల పెద్ద పీట వేస్తోన్న సంగతి తెలిసిందే.


# ఇంత టెన్షన్ ఇంకెప్పుడూ పడకూడదు బాబోయ్!




'సినిమా తీసిచూడు .. దానిని రిలీజ్ చేసి చూడు' అనే మాటను ఇండస్ట్రీపై అవగాహన ఉన్న వాళ్లంతా ఒప్పుకుంటారు. ఒక సినిమా అన్ని పనులను పూర్తిచేసుకుని లొకేషన్ కి వెళ్లేవరకూ నమ్మకం ఉండదు. ఇక ఆ సినిమా షూటింగు తరువాత మిగతా పనులను పూర్తిచేసుకుని విడుదలయ్యే వరకూ అంతే టెన్షన్ ఉంటుంది. ఈ లోగా ఎన్ని మార్పులు జరుగుతాయనేది ఇక్కడ చాలామందికి తెలుసు. ఇక ఇండస్ట్రీలో సెంటిమెంట్లకు కొదవేలేదు. మొదట సినిమా ఆగిపోయినా .. వాయిదాపడినా ఆ సినిమాకి పనిచేసిన వాళ్ల టెన్షన్ ఒక రేంజ్ లో ఉంటుంది.అలాంటి టెన్షన్ తాను ఒకసారి కాదు .. ఏడుసార్లు పడ్డానని 'గని' దర్శకుడు కిరణ్ కొర్రపాటి చెప్పాడు. వరుణ్ తేజ్ హీరోగా అల్లు బాబీ – సిద్ధూ ముద్ద నిర్మించిన ఈ సినిమాకి కిరణ్ కొర్రపాటి దర్శకత్వం వహించాడు. దర్శకుడిగా ఇది ఆయనకు మొదటి సినిమా. ఈ సినిమా బాక్సింగ్ నేపథ్యంలో రూపొందింది. వరుణ్ తేజ్ బాక్సర్ గా కనిపించనున్నాడు. ఈ సినిమా విడుదలకి ముస్తాబై చాలా రోజులైంది. అయితే పరిస్థితులు అనుకూలించకపోవడం వలన పలుమార్లు వాయిదాపడుతూ వచ్చింది. ఎన్నిమార్లు వాయిదా పడిందనేది ఎవరూ గుర్తుపెట్టుకోలేదుగానీ 7మార్లు వాయిదాపడటం జరిగిందని కిరణ్ కొర్రపాటి చెప్పాడు.కరోనా వలన .. కొన్ని ఇతర కారణాల వలన ఈ సినిమా 7 మార్లు వాయిదా పడింది. అలా వాయిదా పడిన ప్రతిసారి నేను చాలా మానసిక పరమైన ఒత్తిడికి లోనయ్యాను. ఈ సినిమా ఎప్పుడు విడుదలవుతుందో తెలియక విసిగిపోయాను. ఇలా విడుదల ఆలస్యం కావడం వలన నిర్మాతలపై భారం ఎక్కువ పడుతుందేమోనని ఫీలయ్యాను. అవసరమైతే ఓటీటీలో రిలీజ్ చేసేయమని నేనే చెప్పాను. ఇది థియేటర్లో చూడవలసిన సినిమా అనీ .. అందువలన వెయిట్ చేద్దామని నిర్మాతలే అన్నారు. అలాంటి నిర్మాతలు దొరకడం నిజంగా నా అదృష్టం. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా విడుదలవుతోంది. ఈ సినిమా చూసినవాళ్లు .. ఇది నిజంగానే థియేటర్లో చూడవలసిన సినిమా అని అంటే నా ప్రయత్నం .. మా నిరీక్షణ ఫలించినట్టే. వరుణ్ తేజ్ 'తొలిప్రేమ' సినిమాకి నేను డైరెక్షన్ డిపార్టుమెంటులో పనిచేశాను. నాకు డైరెక్టర్ గా ఛాన్స్ ఇస్తానని తాను ఆ సమయంలో మాట ఇచ్చాడు. అలాగే ఈ సినిమాతో ఛాన్స్ ఇచ్చాడు. అందుకు నేను ఆయనకి థ్యాంక్స్ చెబుతున్నాను. ఈ సినిమా తప్పకుండా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది" అని చెప్పుకొచ్చాడు

# ఓటీటీలో సత్తా చాటుతున్న 'రాధేశ్యామ్'..!

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ – పూజాహెగ్డే జంటగా నటించిన పీరియాడికల్ లవ్ డ్రామా "రాధేశ్యామ్". రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల నడుమ రిలీజైన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావం చూపించలేకపోయింది.ప్రేమకు విధికి మధ్య యుద్ధంగా అభివర్ణించబడిన 'రాధేశ్యామ్' సినిమా ద్వారా ఓ అందమైన ప్రేమ కథను చెప్పే ప్రయత్నం చేశారు. భారీ బడ్జెట్ తో యూరప్ బ్యాక్ డ్రాప్ లో విజువల్ గ్రాండియర్ గా రూపొందించారు. అయితే 'బాహుబలి' 'సాహో' వంటి సినిమాల తర్వాత ఒక్క ఫైట్ కూడా లేని లవ్ స్టోరీలో ప్రభాస్ ను ఆడియన్స్ ఊహించుకోలేకపోయారు.మెజారిటీ డార్లింగ్ ఫ్యాన్స్ సైతం 'రాధేశ్యామ్' సినిమా విషయంలో నిరాశ చెందారు. ఫీల్ గుడ్ ఫిల్మ్ అంటూనే ప్రభాస్ చేయాల్సిన సినిమా కాదని కామెంట్స్ చేశారు. అయితే థియేటర్లలో మిశ్రమ స్పందన తెచ్చుకున్న ప్రభాస్ సినిమా.. ఇప్పుడు ఓటీటీ రిలీజ్ లో మాత్రం ఆదరణ దక్కించుకుంటోంది.డిజిటల్ స్క్రీన్ మీద బోరింగ్ సీన్స్ స్కిప్ చేసే అవకాశం ఉండటంతో.. ఎక్కువ మంది ఈ సినిమా చూడటానికి ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో థియేటర్ కు మించిన క్రేజ్ తో ఓటీటీలో భారీ వ్యూయర్ షిప్ సాధిస్తున్నట్లు తెలుస్తోంది. 'రాధేశ్యామ్' సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ ఫ్లాట్ ఫార్మ్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఫ్యాన్సీ రేటుకు దక్కించుకున్న సంగతి తెలిసిందే.అయితే అగ్రిమెంట్ చేసుకున్న తేదీ కంటే కొంచెం ముందుగానే ఓటీటీలో విడుదల చేశారు. మార్చి 11న థియేట్రికల్ రిలీజ్ కాబడిన ఈ చిత్రాన్ని ఏప్రిల్ 1న తెలుగుతో పాటుగా తమిళ కన్నడ మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ పెట్టారు. ఇందుకుగాను మేకర్స్ కు మరో 25 కోట్లు అదనంగా చెల్లిస్తోందని టాక్.'రాధేశ్యామ్' సినిమా ఫలితం ఎలా ఉన్నా.. నిర్మాతలు మాత్రం నాన్–థియేట్రికల్ బిజినెస్ తో సేఫ్ జోన్ లోనే ఉన్నారని తెలుస్తోంది. ప్రభాస్ క్రేజ్ దృష్ట్యా




ఈ సినిమా డిజిటల్ మరియు శాటిలైట్ రైట్స్ భారీ రేట్లకు అమ్ముడయ్యాయి. ఏదైతేనేం థియేట్రికల్ గా ఫెయిల్యూర్ గా మిగిలిన ఈ సినిమా.. ఓటీటీలో మంచి వ్యూయర్ షిప్ సాధిస్తుండటంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.కాగా 'రాధేశ్యామ్' చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ – గోపీకృష్ణ మూవీస్ – టీ సిరీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. ఇందులో కృష్ణంరాజు – భాగ్యశ్రీ – మురళీ శర్మ – సచిన్ ఖేడ్కర్ – జయరామ్ – ప్రియదర్శి – సత్యరాజ్ – కునాల్ రాయ్ కపూర్ – ఎయిర్ టెల్ శాషా ఛత్రి – రిద్ధి కుమార్ – సత్యన్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు.జస్టిన్ ప్రభాకర్ ఈ సినిమాకు సంగీతం సమకూర్చగా.. ఎస్ ఎస్ థమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ ఇచ్చారు. రసూల్ పూకుట్టి సౌండ్ డిజైనింగ్ చేశారు. మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ అందించగా.. ఆర్.రవీందర్ ప్రొడక్షన్ డిజైనింగ్ నిర్వహించారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటింగ్ వర్క్ చేశారు.

## శ్రీ విష్ణు నెక్ట్స్ కి ఇంట్రస్టింగ్ టైటిల్

యంగ్ అండ్ ప్రామిసింగ్ టాలీవుడ్ హీరో శ్రీవిష్ణు, చైతన్య దంతులూరి దర్శకత్వం వహించిన భళా తందనానా లో నటించనున్నారు. ఈ రోజు, నటుడు మరో కొత్త చిత్రానికి సంతకం చేశాడు. చిన్న బడ్జెట్ చిత్రాలను నిర్మించడంలో పేరుగాంచిన లక్కీ మీడియా సంస్థ బెక్కెం వేణుగోపాల్ ఈ కొత్త చిత్రానికి నిర్మాత. అల్లూరి అనే టైటిల్ తో ఈ సినిమా టైటిల్ పోస్టర్ ను ఆన్ లైన్ లో తాజాగా విడుదల చేశారు మేకర్స్.




ప్రదీప్ వర్మ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో శ్రీవిష్ణు పవర్ ఫుల్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ యాక్షన్ డ్రామాకి సంగీతం అందించడానికి అర్జున్ రెడ్డి ఫేమ్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఎంపికయ్యారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ చిత్రం కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989